# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

7th ANNIVERSARY CELEBRATIONS



DOWNLOAD APP

విశ్వంవాయిస్

DOWNLOAD

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:


* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

www.viswamvoice.com/download



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 301 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | బుధవారం | 19 | జూన్ | 2024 | పేజీల : 12 | వెల : 2/-

# ఎన్నాళ్ళ కెన్నాళ్ళకీ.. చంద్రవదనం

## పున్నమినాటి చందమామగా ముఖ్యమంత్రి

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఈ ఏడాది ఘనంగా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఉగాది సంబరాల్లోనూ ముఖంలో కళలేదు. దీనికి పెద్దగా వివరణ అక్కర లేదు. జాకీలు పెట్టి మోయాల్సిన అవసరం కూడా లేదు. పున్నమినాటి చందమామ నిండుగా మురిసినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు మురిసిపోతున్నారు. మనసారా హ్యాపీగా ఉన్నారు. నిజానికి గత ఐదేళ్లలో ఎప్పుడూ.. చంద్రబాబును ఇలా ఎవరూ చూసి ఉండరు. ఎందుకంటే.. ప్రతి రోజూ టెన్షన్.. ప్రతి క్షణమూ టెన్షనే. పార్టీ పరంగా.. ప్రతిపక్షం పరంగా..



ఆయన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న దరిమిలా.. అనుక్షణం టెన్షన్‌తోనే ఐదేళ్లు కాలం గడిపారు. ఈ ఏడాది ఘనంగా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఉగాది సంబరాల్లోనూ ముఖంలో కళలేదు. పెదవులపై చిరునవ్వు కూడా కనిపించలేదు. ఏమో ఏమవుతుందో? ప్రజలు ఎలాంటి తీర్పు

మిగతా 2లో

# ఎన్డీఏపై సుప్రీం ఫైర్




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** : నీట్-యూజీ 2024లో పేపర్ లీకేజీలు, అవకతవకలకు సంబంధించి వచ్చిన పిటిషన్లపై సుప్రీం కోర్టు మంగళవారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తీరు ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రంపై కూడా అసహనం వ్యక్తం చేసింది. నీట్ పరీక్ష కోసం చాలా మంది విద్యార్థులు ఎంతగానో శ్రమిస్తారని.. ఈ విషయంలో చిన్న నిర్లక్ష్యమైనా సరి చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. “0.001% తప్పిదం ఉన్నా.. దానిని పూర్తిగా పరిష్కరించాలి” అని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. పరీక్షలకు సిద్ధమైన చిన్నారుల కృషిని మనం మరచిపోలేమని అత్యున్నత న్యాయస్థానం గుర్తు చేసింది. నీట్-యూజీకి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌లను వ్యతిరేక వ్యాజ్యంగా పరిగణించవద్దని కేంద్రం, ఎన్‌టీఏకు సూచించింది. పరీక్ష నిర్వహణలో తప్పులుంటే అంగీకరించి సరిదిద్దుకోవాలని కూడా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. “పరీక్షను నిర్వహించే ఏజెన్సీగా, మీరు న్యాయంగా వ్యవహరించాలి. తప్పు జరిగితే.. అవును.. తప్పు జరిగిందని చెప్పండి. సరైన చర్య తీసుకుంటాం. ఇది

మిగతా 2లో

# మోడీ ప్రభుత్వంపై రాహుల్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** : కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో తీవ్ర అసంతృప్తి ఉందని, అంతేగాక, ఆ కూటమిలోని కొందరు నేతలు తమతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. ఓ ఇంగ్లీష్ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీఏ కూటమి నేతలు కొందరు తమతో టచ్‌లో ఉన్నారని చెప్పిన రాహుల్.. అందుకు సంబంధించిన

మిగతా 2లో

# ఏపీలో మోగిన ఎన్నికల నగారా




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : ఏపీలో మరోసారి ఎన్నికల నగారా మోగింది. నెలన్నర రోజుల వ్యవధిలో మరోసారి ఎన్నికల వేడి రాజుకుంది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ కొద్దిసేపటి కిందటే విడుదల చేసింది. మొన్నట్లాగే ఇప్పుడు కూడా అధికార తెలుగుదేశం పార్టీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయం. ఏపీలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలను నిర్వహించడానికి షెడ్యూల్ విడుదల చేసింది ఈసీ. ఎమ్మెల్యే కోటా కింద ఎన్నికోవాల్సిన స్థానాలు ఇవి. దీని కోసం ఈ నెల 25వ తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుంది. జులై 2వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. జులై 3వ తేదీన వాటిని స్క్రూటినీ చేస్తారు. దాఖలు చేసిన నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి 5వ తేదీ వరకు గడువు

మిగతా 2లో

# పీఎం కిసాన్ 17వ విడత విడుదల..!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** : కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన 17వ విడత నిధులు విడుదల చేసింది. జూన్ 18న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిధులు విడుదల చేశారు. మొత్తం 9.26కోట్ల మంది రైతులకు దాదాపు రూ. 20 వేల కోట్ల రూపాయలు జమ చేశారు. రైతులకు ఆర్థిక సహాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద సంవత్సరానికి రూ.6 వేల ను రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. నాలుగు నెలలకు రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6 వేలు ఇస్తారు. ఇప్పటి వరకు 16 విడతలుగా అన్నదాతల ఖాతాల్లో

మిగతా 2లో

# సీఎం రేవంత్ కంటే మంత్రులే పవర్ ?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** మూడు రోజుల క్రితం చోటు చేసుకున్న రెండు పరిణామాలు తెలంగాణలో కొత్త చర్చకు తెర తీయటమే కాదు.. రేవంత్ పరిస్థితిని చూసి అయ్యో అనుకునే పరిస్థితి. ప్రభుత్వం ఏదైనా సరే.. ముఖ్యమంత్రి పవర్ ఫుల్ గా ఉండటం.. మంత్రులకు లిమిటెడ్ పవర్ మాత్రమే ఉండటం.. కొన్ని సందర్భాల్లో అలాంటి పరిస్థితి కూడా లేకపోవటం చూస్తున్నదే. అందుకు భిన్నంగా రేవంత్ సర్కారులో మాత్రం మంత్రులు ముఖ్యమంత్రి కంటే పవర్ ఫుల్ గా వ్యవహరిస్తున్నారన్న విమర్శ ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తోంది. ఇలాంటి మితిమీరిన పవర్ కు చెక్ చెప్పాల్సిన అవసరం రేవంత్ మీద ఉందంటున్నారు. లేదంటే.. పాలనలో రేవంత్ ఎదుర్కొంటున్న చికాకులకు మంత్రుల తీరు కొత్త పంచాయితీలకు తెర తీస్తుందన్న మాట వినిపిస్తోంది. ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చెందిన లోటస్ పాండ్ భవనం ఎపిసోడ్ గురించి తెలిసిందే. ఈ భవనానికి అదనంగా నిర్మించిన రెండు అనుమతి లేని గదుల్ని శనివారం మధ్యాహ్నం కూల్చివేసిన వైనం పెను సంచలనంగా మారింది. గురువు చంద్రబాబుకు శిష్యుడు రేవంత్ రుణం తీర్చుకున్నట్లుగా సంబంధం లేని ప్రచారాలు చాలానే సాగాయి. టీవీల్లో

మిగతా 2లో

# జగన్‌కు లోకేష్ కౌంటర్ !

## 2019లో ఈవీఎంలు బాగా పనిచేశాయా జగన్?



**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్** : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ఘోర పరాజయం పాలైన సంగతి తెలిసిందే. వైసీపీపై ప్రజావ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉన్నందునే ఆ పార్టీ కనీవిని ఎరుగని రీతిలో ఓటమిపాలైందని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. కానీ, వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మాత్రం ఈవీఎంల ట్యాంపరింగ్ అంటూ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కావాలంటూ

మిగతా 2లో

# ఈవీఎంల వల్లే ఓటమి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** వైసీపీ అధినేత జగన్ తాజాగా ఎక్స్ వేదికగా చేసిన ఒక ట్వీట్ ఏపీ రాజకీయాల్లో మంట పుట్టిస్తోంది. జగన్ డబుల్ స్టాండర్డ్ విధానాలకు ఇది నిదర్శనం అని అంటున్నారు. 2019లో జగన్ ఈవీఎల గురించి మాట్లాడుతూ అవి చాలా మంచివంటూ చేసిన వ్యాఖ్యలను టీడీపీ సోషల్ మీడియాలో పెడుతోంది. బీజేపీ కూడా మీమ్స్ పెట్టి జగన్ మీద సెటైర్లు వేస్తోంది. టీడీపీ నేతలు అంతా జగన్ చేసిన ట్వీట్ మీద మండి పడుతున్నారు. గెలిస్తే

మిగతా 2లో

# ఏపీ అధికారులకు అచ్చెన్న మాస్ వార్నింగ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం తమ తమ శాఖల బాధ్యతలు తీసుకున్న మంత్రులు.. మొదటి నుంచీ దూకుడు ప్రదర్శిస్తున్నారు. గత ఐదేళ్లలో పాలన మొత్తం గాడి తప్పిందని చెబుతూ అధికారులకు తగు సూచనలు కం హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ సమయంలో తాజాగా ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులకు తనదైన శైలిలో వార్నింగ్ ఇచ్చారు. అవును... ఐదేళ్లలో రాష్ట్రంలో వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయని.. కొన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించారని ఏపీ వ్యవసాయ

మిగతా 2లో

# ఏపీకి ఫస్ట్ గుడ్‌న్యూస్ !




**న్యూఢిల్లీ/అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:** ఏపీ ప్రజలకు కేంద్రం శుభవార్త వినిపించింది.. రాష్ట్రం లోని గూడూరు-రేణిగుంట మధ్య మూడో రైల్వే లైన్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ లో భాగంగా ఈ రైల్వే లైన్ నిర్మించ బోతున్నారు. ఈ రెండు స్టేషన్ల మధ్య 83.17 కిలో మీటర్ల దూరం ఉంది. నిర్మాణంలో భాగంగా 36.5 హెక్టార్ల భూమిని సేకరించ బోతున్నారు. ఈ లైను అందుబాటులోకి వస్తే తిరుపతి వెళ్లే వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో తెలుగుదేశం, జనసేన పార్టీలది కీలకపాత్ర. కేంద్రంలో

మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

## చంద్రవదనం

ఇస్రో.. అనే బెంగ ఆయనను వెంబడించింది. ఇక, తాజా ఎన్నికల్లో ఘన విజయం సొంతంచేసుకున్నాక కూడా.. ఆయనలో ఈ తరహా ఆనందం కనిపించలేదు. ఎందుకంటే.. మంత్రి పదవుల పంపకం.. పార్టీలో ఎక్కడ చిచ్చు పెడుతుందో.. సీనియర్లు ఎక్కడ అలుగుతారో.. అని బెంగటిల్లారు. కానీ, అంతా సజావుగా సాగిపోయింది. మిత్రపక్షాల సహకారం, సీనియర్ల తోడ్పాటుతో చంద్రబాబు కూటమి సర్కారు నిర్విఘ్నంగా ముందుకు సాగుతోంది. దీంతో చంద్రబాబు వదనంలో చంద్రకాంతులు వెల్లివిరు స్తున్నాయి. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లిన ఆయన ఆసాంతం పరిశీలించారు. సమస్యలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ వయసులో ఆయన ఈ రాళ్లు రప్పల్లో నడుస్తారా? అని భావించిన మీడియా మిత్రులకు, అధికారులకు కూడా షాక్ ఇస్తూ.. అదే రాళ్లపై ఎవరి సాయం లేకుండా.. దూసుకుపోయారు. అనంతరం నిర్వహించిన మీడియా మీటింగ్‌లో ఇలా మురిసిపోతూ కనిపించారు. పోలవరం ప్రాజెక్టును సంతోషంగా భుజాన వేసుకునేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారు. నిజానికి గత ఐదేళ్ల కాలంలో పోలవరం మందగించింది. పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ఇప్పుడు ప్రభుత్వానికి ఇబ్బందిగా ఉంది. అయనా కూడా సవాలును స్వాగతిచే మనస్తత్వం ఉన్న చంద్రబాబు ఎలాంటి సంకోచం లేకుండా.. పోలవరం బాధ్యతను తలకెత్తుకున్నారు. ఇదే విషయాన్ని మీడియా మిత్రులు ప్రశ్నించినప్పుడు.. ఈ తరహా ఆనందం.. సంతోషంతో ఆయన పోలవరం పూర్తి చేస్తానంటూ.. చెప్పుకొచ్చారు. గత ఐదేళ్లలో చంద్రబాబును చూసిన వారికి.. ఇప్పుడు పోలవరం పర్యటనలో ఆయనను చూసిన తర్వాత.. బాబులో ఆత్మవిశ్వాసం.. ఆనందం కొట్టొచ్చినట్టు కనబడిసంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ చంద్రవదనం ఇలానే ఉండాలని కోరుకుంటున్నారు.

ఒక్క మంత్రి పదవి ఉంచింది ఎవరికో ?

ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ చంద్రబాబు మంత్రివర్గంలో ప్రస్తుతం 24 మంత్రులు ఉన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో... మరో మంత్రి పదవిని చంద్రబాబు ఎవరి కోసం పెట్టి ఉంచారనే చర్చ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా పలువురు నేతల పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే.. అనూహ్యంగా తాజాగా ఒక కొత్త పేరు తెరపైకి వచ్చింది. అవును... చంద్రబాబు కేబినెట్ లో 24 మంది మంత్రులే ఉన్న సమయంలో... ఆ మిగిలిన పోస్ట్ ఎవరి కోసం అనే చర్చ తెరపైకి వచ్చింది. ఈ సమయంలో పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే తాజాగా వంగవీటి రాధా పేరు తెరపైకి వచ్చింది. ఆయన కోసమే చంద్రబాబు ఆ మంత్రి పదవిని అట్టిపెట్టి ఉంచినట్లు చెబుతున్నారు. ఇందుకు గలకారణాలు ఆసక్తిగా మారాయి. వాస్తవానికి ఈ ఎన్నికల్లో కమ్మ – కాపు ఈక్వేషన్ గ్రాండ్ సక్సెస్ అయ్యిందనే సంగతి తెలిసిందే. కూటమి అధికారంలోకి రావడంలో ఈ రెండు సామాజికవర్గాలూ కీలక భూమిక పోషించాయని చెబుతున్నారు. ఈ విషయంలో ప్రధానంగా వంగవీటి రాధా విశేషంగా కృషి చేశారని.. కోస్తా జిల్లాల్లో కూటమి ఘనవిజయంలో రాధా పాత్ర కీలకంగా పని చేసిందని టీడీపీ అధినేత భావిస్తున్నారంట. ఈ ఎన్నికల్లో కూటమి తరుపున ఎన్నికల ప్రచారంలో బలంగా పాల్గొనడమే కాకుండా.. వ్యూహాత్మకంగా పావులు కదిపారని.. కాపు ఓట్లు చీలకుండా, అవన్నీ కూటమి వైపు టర్న్ అయ్యేలా చేశారని అంటున్నారు. ఈ నేపథ్యంలో కచ్చితంగా వంగవీటి రాధా కృషిని గ్రుతించి ప్రభుత్వంలో సముచిత స్థానం ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. ఇందులో భాగంగా కేబినెట్ బెర్త్ దక్కొచ్చని ప్రచారం జరుగుతుంది. చంద్రబాబు మంత్రివర్గంలో ఖాళీ ఉన్న ఓ మంత్రి పదవిని వంగవీటి రాధకు ఇచ్చే అవకాశం ఉందని అంటున్నారు. వాస్తవానికి కాపు సామాజికవర్గానికి చెందిన నలుగురికి మంత్రి పదవుల్లు దక్కినప్పటికీ చంద్రబాబు మాత్రం రాధాను పరిగణలోకి తీసుకోవాలని భావిస్తున్నారని.. త్వరలో మండలికి రాధాను ఎంపిక చేసి కేబినెట్ లోకి తీసుకుంటారనే చర్చ బలంగా నడుస్తుంది. ఈ రకంగా అటు కాపులకు టీడీపీలో సముచిత స్థానం దక్కుతుందనే అభిప్రాయం ఆ సామాజికవర్గంలోకి వెళ్లడంతోపాటు.. టీడీపీకి ఆ సామాజికవర్గం బలమైన బ్యాక్ బోన్ గా మారే పరిస్థితులు మరింత బలంగా ఉంటాయని చెబుతున్నారు. ఏది ఏమైనా... వంగవీటి రాధాను చంద్రబాబు కేబినెట్ లోకి తీసుకుంటే అదొక చరిత్ర అవుతుందని అంటున్నారు పరిశీలకులు.

## ఎన్టీఏపై సుప్రీం ఫైర్

మీ పనితీరుపై విశ్వాసాన్ని కలిగిస్తుంది" అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. పేపర్ లీక్‌లు, గ్రేస్ మార్కులు ఇవ్వడం, అత్యధిక స్కోర్‌ల సంఖ్య గణనీయంగా పెరగడం వంటి ఆరోపణలకు సంబంధించి సుప్రీం కోర్టులో పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. జూన్ 14న, ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తునకు అభ్యర్థనపై కేంద్రానికి, %చీూా%కి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గ్రేస్ మార్కులు పొందిన 1,563 మంది %చీజుజు-ఖ+% 2024 అభ్యర్థుల స్కోర్‌కార్డులను రద్దు చేయాలన్న నిర్ణయాన్ని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలియజేసిన తర్వాత ఈ నోటీసు వచ్చింది. బాధిత విద్యార్థులకు గతంలో ఇచ్చిన గ్రేస్ మార్కులను మినహాయించే వారి సవరించిన స్కోర్‌లను త్వరలో తెలియజేస్తామని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. దీనిపై తదుపరి విచారణ జూలై 8న జరగనుంది.

## రాహుల్ వ్యాఖ్యలు

వివరాలు మాత్రం వెల్లడించలేదు. మోడీ నేతృత్వంలోని కూటమి మనుగడ కోసం ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. అది బలహీనంగా ఉండటంతో ఏ చిన్న సమస్య అయినా ప్రభుత్వాన్ని కూల్చేయొచ్చని చెప్పుకొచ్చారు రాహుల్. మరోవైపు, ఎన్నికల సమయంలో మోడీ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు గుప్పించారు రాహుల్. మీరు విద్వేషాన్ని వ్యాప్తి చేసి.. దాని ఫలితాలను పొంది ఉండొచ్చు. అయితే, ఈసారి ఆ ఆలోచనను ప్రజలు తిరస్కరించారు. ఎటువంటి వివక్ష లేని పరిస్థితులు ఉంటే.. విపక్ష ఇండియా కూటమి నిస్సందేహంగా మెజార్టీ దక్కించుకుని ఉండేదని రాహుల్ వ్యాఖ్యానించారు. తమ చేతులు కట్టేసిన పరిస్థితుల్లో తాము పోరాడామని, అలాంటి సమయాల్లో ఏం చేయాలో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని అన్నారు రాహుల్. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ స్వయంగా మెజార్టీ సాధించిన విషయం తెలిసిందే. అయితే, 2024లో మాత్రం బీజేపీకి కేవలం 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో ఎన్డీఏ కూటమి పక్షాల మద్దతుతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక, కాంగ్రెస్ పరిస్థితి గతం కంటే ఈ ఎన్నికల్లో మెరుగుపడింది. ఈసారి 99 స్థానాలు దక్కించుకుంది. ఇక, ఇండి కూటమికి 230కిపైగా సీట్లు వచ్చాయి.

## 17వ విడత విడుదల..!

రూ.32 వేలు జమ చేశారు. పీఎం కిసాన్ యోజన పథకం నుంచి లబ్ధి పొందాలంటే.. రైతులు తప్పనిసరిగా ఇ కేవైసీ చేసుకోవాలి. ఇ కేవైసీ చేసుకుంటేనే రైతులకు డబ్బులు వస్తాయి. ఇప్పటికీ ఇ కేవీసీ చేసుకోకుంటే.. చేసుకోవచ్చు. దాని కోసం పీఎం కిసాన్ వెబ్ సైట్ కు వెళ్లాలి. ఇ కేవైసీపై క్లిక్ చేయాలి. ఆధార్ నంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత మీ ఫోన్ నంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత ఆధార్ అథంటికేషన్ ఓటీపీ వస్తుంది. ఓటీపీ నంబర్ ఎంటర్ చేయగానే మీ మీ ఇ కేవైసీ పూర్తి అవుతుంది. అయితే మీ ఆధార్ నంబర్ ఫోన్ నంబర్ తో లింక్ అయి ఉండాలి. పీఎం కిసాన్ యోజన డబ్బులు జమ అయ్యాయో కాలేదు కూడా తెలుసుకోవచ్చు. దాని కోసం %ప్ట్రజూం://జూఎిఎఅయిఖఅ.స్త్రశీఙ.ఱఅ%/ వెబ్ సైట్ కు వెళ్లాలి. వెబ్ సైట్ లో లబ్ధిదారుల లిస్ట్ ఉంటుంది. అలాగే కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునేవారు కూడా చేసుకోవచ్చు. అధికారం చేతిలో ఉన్నప్పుడు ఒకలా.. చేజారిన తర్వాత మరోలాంటి పరిస్థితులు మామూలే. నిజానికి ఇవేం తెలియనంత వ్యక్తి కాదు వైఎస్ జగన్మోహన్ రెడ్డి. తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తమకున్న పరిస్థితులు.. తన తండ్రి అనూహ్య మరణం తర్వాత చోటు చేసుకున్న పరిణామాలతో పాటు.. ఏళ్లకు ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎదురైన పరిస్థితుల అనుభవం ఆయనకు ఉంది. అలాంటప్పుడు ఐదేళ్లు ముఖ్యమంత్రిగా వ్యవహరించి.. తాజా ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయన వ్యవహరిస్తున్న తీరు.. తీసుకుంటున్న నిర్ణయాలు చర్చగా మారుతున్నాయి. ఆయన ఇమేజ్ ను డ్యామేజ్ చేసేలా ఉంటున్నాయి.

## అచ్చెన్న మాస్ వార్నింగ్

శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శ్రీకాకుళంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం సందర్భంగా... మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... జిల్లా అభివృద్ధికి అంతా కలిసి పనిచేద్దామని సూచించారు. గత ప్రభుత్వంలో తమను కనీసం ప్రజాప్రతినిధులుగా గుర్తించలేదని.. ఫలితంగా జెడ్పీ సమావేశాలకు వచ్చి సమస్యలు చర్చించలేకపోయామని అన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులను అధికారులు గౌరవించాలని.. తమ నాయకులకు ఏ ఆఫీసులో అవమానం జరిగినా తీవ్ర పరిణామాలు ఉంటాయని అచ్చెన్న.. అధికారులకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఇదే క్రమంలో... ప్రతీవారం గ్రీవెన్స్ ను విధిగా నిర్వహించాలని, గ్రీవెన్స్ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు. ఖరీఫ్ లో రైతులు విత్తనాలకోసం ఇబ్బంది పడకూడదని, రైతులు ఎక్కడైనా ఇబ్బంది పడినా సంబంధిత అధికారులదే బాధ్యత అని మంత్రి తెలిపారు. అదేవిధంగా... రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులు సరఫరా చేయటానికి అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రధానంగా వంశధార శివారు ఆయుకట్టుకు నీరు అందించాలని సూచించిన మంత్రి అచ్చెన్న... తక్షణమే వంశధార అధికారులు కాలువల్లో జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని అన్నారు. ఇదే సమయంలో వారం రోజులలోగా అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం స్పెషల్ డ్రైవ్ పెట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతోపాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

## మంత్రులే పవర్ ?

బ్రేకింగ్ న్యూస్ పడే వరకు ముఖ్యమంత్రి రేవంత్ కు కూడా ఈ సమాచారం తెలీదన్న విషయాన్ని తెలుసుకున్న మీడియా ప్రముఖులు సైతం కించిత్ షాక్ కు గురైన పరిస్థితి. ముఖ్యమంత్రి నోటీసులో లేదంటే సరే. చివరకు జీహెచ్ఎంసీ కమిషనర్ తో పాటు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలోని టాప్ ఆర్డర్ కు సైతం ఎలాంటి సమాచారం లేదన్న మాట హాట్ టాపిక్ గా మారింది. టీవీల్లో ప్రజలకు ఎప్పుడైతే తెలిసిందో.. అప్పుడే సీఎంతో సహా మిగిలిన ముఖ్యులందరికి తెలిసిందన్న మాటతో విస్మయానికి గురయ్యే పరిస్థితి. అలా అని ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తే ప్రభుత్వానికి మరింత డ్యామేజ్ జరిగే పరిస్థితి.

## ఏపీలో మోగిన ఎన్నికల నగారా

ఉంటుంది. 12వ తేదీన పోలింగ్ నిర్వహించనుంది ఈసీ. అదే రోజున సాయంత్రం ఫలితాలను వెల్లడిస్తారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు సీ రామచంద్రయ్య, ఇక్బాల్‌పై అనర్హత వేటు వేయడం వల్ల ఈ రెండు ఖాళీలు ఏర్పడ్డాయి. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు సీ రామచంద్రయ్య తెలుగుదేశం పార్టీలో చేరిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన నేపథ్యంలో ఆయనపై వేటు వేయాలంటూ వైఎస్ఆర్సీపీ ఫిర్యాదు చేసింది. దీనికి అనుగుణంగా శాసన మండలి ఛైర్మన్ కొయ్య మోషేన్ రాజు.. సీ రామచంద్రయ్యపై అనర్హత వేటు వేశారు. వైఎస్ఆర్సీపీకే చెందిన మరో ఎమ్మెల్సీ ఇక్బాల్‌పైనా వేటు పడింది. ఫలితంగా– ఖాళీ అయిన ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నిక అవసరమైంది. ఎమ్మెల్యే కోటా ఎన్నికలు కావడం వల్ల టీడీపీ– జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ఈ రెండింటినీ గెలుచుకోవడం ఖాయమైంది. ఎమ్మెల్సీని గెలిపించుకునేంత బలం లేకపోవడం వల్ల వైఎస్ఆర్సీపీ అభ్యర్థిని నిలబెట్టకపోవచ్చు. ఈ రెండు కూడా ఏకగ్రీవమౌతాయి.

## జగన్‌కు లోకేష్ కౌంటర్ !

ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారు. ఈ క్రమంలోనే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పై జగన్ చేసిన ట్వీట్ కు లోకేష్ కౌంటర్ ఇచ్చారు. 2019 ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత ఈవీఎంల పనితీరు గురించి జగన్ విడుదల చేసిన వీడియోను లోకేష్ ప్రస్తావించారు. ప్రజాతీర్పును అంగీకరించాల్సిందేనని, జగన్ కు ప్రజాస్వామ్యం అంటే గిట్టదని లోకేష్ అన్నారు. ప్రజా హక్కుల పరిరక్షణకు ఏర్పడిన సంస్థలు, వ్యవస్థలు, వేదికలను జగన్ క్రమంగా నాశనం చేస్తూ వచ్చారని లోకేష్ అన్నారు. వ్యవస్థలను ఒక్క దెబ్బతో కూల్చేశారని ఎద్దేవా చేశారు. 2019లో వైసీపీ గెలిచినప్పుడు ఈవీఎంలు చక్కగా పనిచేసినట్టా? 2024 లో ఓడిపోతే పని చేయనట్టా? అని జగన్ ను లోకేష్ ప్రశ్నించారు. తన పదవీకాలంలో జగన్ ప్రజారంజక పాలనను అందించడంలో విఫలమయ్యారని, అందుకే వైసీపీని ప్రజలు తిరస్కరించారని లోకేష్ అన్నారు. ఈ విషయాన్ని జగన్ ఇకనైనా గుర్తించాలని హితవు పలికారు. ఫర్నిచర్ ను ఎప్పుడు తిరిగి అప్పగిస్తున్నారని లోకేష్ ప్రశ్నించారు. 560 కోట్ల ప్రజాధనాన్ని రుషికొండ ప్యాలెస్ కోసం ఎందుకు ఖర్చు పెట్టారో చెప్పాలని లోకేష్ నిలదీశారు.

## ఈవీఎంల వల్లే ఓటమి

మీ గొప్ప ఓడితే ఈవీఎంల తప్పా అంటూ ఫైర్ అవుతున్నారు. ఇంతకీ జగన్ పెట్టిన ట్వీట్ ని ఒకసారి చూస్తే కనుక ఈవీఎంల పనితీరు మీదనే సందేహం వ్యక్తం చేస్తూ ట్వీట్ ఉంది. అభివృద్ధి చెందిన దేశాలలో బ్యాలెట్ పేపర్ ని వాడుతున్నారు అని జగన్ ఆ ట్వీట్ లో పేర్కొన్నారు. అంటే ఇండైరెక్ట్ గా క్యాడర్ కి వైసీపీ ఈవీఎంల వల్లనే ఓటమి పాలు అయిందని జగన్ హింట్ ఇచ్చారు అని అంటున్నారు. ఇదే విషయాలను ప్రజల దగ్గరకు తీసుకెళ్ళాలని జగన్ చెబుతున్నట్లుగా ఉంది అని అంటున్నారు. అయితే క్యాడర్ ఇపుడు వైసీపీ అధినాయకత్వానికి అవసరం అయినా వారు ఈ సమయంలో ఎందుకు పనిచేస్తారు అని అంటున్నారు. వాలంటీర్లను నెత్తిన పెట్టుకుని క్యాడర్ ని జగన్ పూర్తిగా పక్కన పెట్టేశారు అని అంటున్నారు. ఇపుడు క్యాడర్ ఎందుకు వైసీపీ కోసం పనిచేయాలన్న ప్రశ్న వస్తోంది. అదే విధంగా క్యాడర్ కూడా ఈవీఎంల వల్లనే ఓటమి పాలు అయ్యామని చెప్పడానికి ప్రాపగాండా చేయడానికి సిద్ధంగా లేరు అని అంటున్నారు. ఇక జగన్ ట్వీట్ కి టీడీపీ సోషల్ మీడియాలో కౌంటర్ వేసింది. గతంలో ఈవీఎంల గురించి గొప్పగా పొగిడి ఇపుడు ఏంటి అని కూడా టీడీపీ ప్రశ్నిస్తోంది. ఇదిలా ఉంటే ఈవీఎంల మీద జగన్ చేసిన వ్యాఖ్యలు రచ్చ రచ్చ అవుతున్నాయి. ఆయన అన్నదేంటంటే న్యాయం జరగడం మాత్రమే కాదు, జరిగినట్లుగా కూడా కనిపించాలి, అలాగే ప్రజాస్వామ్యం బలంగా ఉండటమే కాకుండా నిస్సందేహంగా బలంగా కనిపించాలి. దాదాపు ప్రతి అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నికల పద్ధతుల్లో పేపర్ బ్యాలెట్లు ఉపయోగించబడుతున్నాయి, ఈవీఎంలతో కాదు, మన ప్రజాస్వామ్యం యొక్క నిజమైన స్ఫూర్తిని నిలబెట్టుకోవడంలో మనం కూడా అదే దిశగా పయనించాలి. అంటూ జగన్ ట్వీట్ చేశారు. దీని మీద మాత్రం జగన్ కి కౌంటర్లే కౌంటర్లు వస్తున్నాయి. ఈ రోజున చూస్తే బ్యాలెట్ పేపర్ వ్యవస్థ నుంచి చాలా ముందుకు వచ్చేసింది దేశం. ఈవీఎంల వల్ల తక్కువ ఖర్చుతో ఎన్నికలు జరుగుతున్నాయి. ఫలితాలు కూడా తొందరగా వస్తున్నాయి. పైగా గతంలో బ్యాలెట్ పేపర్లు అంటే బ్యాలెట్ బాక్సులలో ఇంకు పోయడం, పోలింగ్ కేంద్రాలను కాప్చర్ చేయడం రిగ్గింగ్ చేయడం వంటివి ఉండేవి. అంతే కాదు బ్యాలెట్ పేపర్ ని పోలి ఉన్న పేపర్లను తయారు చేసి మరీ ఫలితాలను మార్చే దుశ్చర్యలు సాగాయి. ఈ నేపథ్యంలో ఈవీఎంలే బెటర్ అని అంటున్నారు. ఏమైనా సలహా సూచనలు ఉంటే ఈవీఎంల విషయంలో ఇవ్వాలి కానీ ఇప్పటికి అనేక ఎన్నికలను చూసిన జగన్ తొలిసారి ఈవీఎంల మీద అనుమానాలు వ్యక్తం చేయడం మాత్రం సర్వత్రా విమర్శల పాలు అవుతోంది. సాధారణంగా ఏదైనా విషయం మీద ఉంటే కొద్ది రోజులు మాత్రమే కౌంటర్లు ఉంటాయి. కానీ జగన్ చేసిన ఈ ట్వీట్ విలువ అయిదేళ్ళు అని అంటున్నారు. రానున్న అయిదేళ్ల కాలం అధికార పక్షంతో పాటు ఇతర పక్షాలు చెడుగుడు ఆడుకునే విధంగా జగనే తన ఒకే ఒక ట్వీట్ తో అవకాశం ఇచ్చారు అని అంటున్నారు.

## ఏపీకి ఫస్ట్ గుడ్‌న్యూస్ !

ప్రభుత్వం మనుగడ సాగించాలంటే టీడీపీ, జనసేన మద్దతు తప్పనిసరి అయిన నేపథ్యంలో ఏపీ ప్రయోజనాలు దక్కించుకోవడానికి మంచి అవకాశం ఈసారి దక్కిన నేపథ్యంలో కేంద్రం నుండి ఏపీ ప్రజలకు తొలి శుభవార్త అందిందని చెప్పవచ్చు.

## విద్యతోనే సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగుతాయి

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుతాం**

**ఎస్ కె వి టి లో నేను బడికి పోతాను" కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు**



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే కార్యక్రమాన్ని ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక దానవాయిపేట ఎస్ కె వి టి స్కూల్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన "నేను బడికి పోతాను" కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య ఈరోజు ప్రారంభించినట్లు తెలిపారు. గడిచిన ఐదేళ్ల కాలంలో గత ఎన్నైనా కార్యక్రమాలు చేసి ఉండవచ్చని అయితే దానివలన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందనడానికి రికార్డు పరంగా ఎలాంటి ఆధారాలు లేవని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు పేర్కొన్నారు. నాడు నేడు పేరిట నాణ్యత లేని పనులను గత ప్రభుత్వం చేసిందన్నారు. అలాగే బైజూస్ అనే దివాళా తీసిన వ్యవస్థతో టై అప్ చేసుకున్నారని ఆయన వాపోయారు. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ కూడా బైజూస్ కి సమన్లు పంపి, వాళ్ళ క్రెడిబిలిటీని ప్రశ్నించిందని అన్నారు. విద్యాకానుక పేరిట 120కోట్ల రూపాయల నిధులను గత ప్రభుత్వం మళ్లించినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తాజాగా ప్రకటించారని ఆయన గుర్తుచేశారు. కనీసం ఉపాధ్యాయులను నియమించడానికి ఒక డీఎస్సీ కూడా తీసిన దాఖలాలు గత ప్రభుత్వంలో లేవని అన్నారు. విద్యద్వారానే సమాజంలో ఆర్థికంగా ,సామాజికంగా అసమానతలు తొలగుతాయని ,అందుకే ఎన్డీయే ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించిందని చెప్పారు. ఎన్డీయే కూటమికి విద్యపట్ల చిత్తశుద్ధి ఉందని, అందుకే ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి డీఎస్సీ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేసారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గుర్తుచేశారు. గత ప్రభుత్వం స్కూల్స్ లో మౌలిక వసతులకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అలాగే సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా చేయలేదని ఆయన అన్నారు. గతంలో తెలుగుదేశం అధికారంలో ఉండగా ఎస్ కె వి టి స్కూల్లో ఓ ఎన్ జిసి ద్వారా 10లక్షల రూపాయల సి ఎస్ ఆర్ ఫండ్స్ తెచ్చి టాయిలెట్స్ కట్టించిన విషయాన్ని అయన ప్రస్తావించారు.

ఇక బిసి, ఎస్సీ హాస్టల్స్ కి కూడా గత ఐదేళ్లలో ఎక్కడా నిధులు కేటాయించకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బొల్లినేని సహకారంలో కిమ్స్ హాస్పిటల్స్ పక్షాన హాస్టల్స్ లో టాయిలెట్స్ నిర్మాణం చేస్తున్నామని ఆయన గుర్తుచేశారు. తల్లిదండుల్లో చైతన్యం తీసుకొచ్చి, పిల్లలను స్కూల్స్ కి పంపించే విధంగా చూడాలని,వారంతా విద్యావంతులవ్వాలని తద్వారా సమాజంలో అసమానతలు తొలగిపోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మహిళా విద్యను విస్తృతంగా ప్రోత్సహించడానికి అవగాహన పెంచాలన్నారు. గుడ్ టచ్, బాడ్ టచ్ అనేది కూడా తెలిసేవిధంగా రాబోయే రోజుల్లో కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, విద్యశాఖ అధికారులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ జె.నివాస్**



కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ : విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఎన్రోల్మెంట్, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నాడు నేడు పనుల పురోగతి ఇతర కార్యకలాపాలపై మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టరు జె.నివాస్.. జిల్లా విద్యాశాఖ, ఎస్ఎస్ఏ అధికారులతో కలిసి మండల స్థాయి విద్యా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 13 నుంచి పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి పాఠశాల తరగతి గదులు, పాఠశాల ఆవరణం, చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. పాఠశాలలో ఉన్న మంచినీరు ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. అదేవిధంగా మరుగుదొడ్లను శుభ్రం చేసి, నీటి సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకంగా తొండంగి మండలంలో డయేరియా కేసులు నమోదైన నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత, తాగు నీరుపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. ఈ అంశాలపై అన్ని మండల విద్యాధికారులు (ఎంఈవో) పరిధిలో ఉన్న పాఠశాలలను క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీ చేసి, ఫోటోలు పంపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా ప్రైమరీ, ఉన్నత పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీయూపీ పాఠశాల పరిధిలో ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్లను నాలుగు రోజులు పాటు ప్రధాన ఉపా ధ్యాయులు సందర్శించి, చిన్నారుల వివరాలు సేకరించాలని ఆయన తెలిపారు. అంగ న్వాడిలో వయసు నిండిన చిన్నారులందరిని ప్రైమరీ పాఠశాలలోనూ, ప్రైమరీ పాఠశా లలో ఐదు తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులన హై స్కూల్ తరగతిలో పేరు నమోదై య్యేలా ప్రైమరీ, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాల న్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనానికి సంబంధించి నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. నాడు నేడు పనులు వివిధ దశల్లో ఉన్న పనులలో పురోగతి కనబర్చడంతో పాటు సకాలంలో పనులు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి పి.రమేష్, ఎస్ఎస్ఏ, డీవైఈవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వాయిస్

# నీట్‌గా స్కాం

దేశ వ్యాప్తంగా వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పెద్ద ఎత్తున అక్రమాలు, అవకతవకలు జరిగాయని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తగా, కేంద్రంలో మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ సంకీర్ణ ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటానికే నిర్ణయించుకుంది. కొన్ని రోజులుగా నీట్ స్కాంపై అభ్యర్థులు గగ్గోలు పెట్టడంతో పాటు న్యాయస్థానాలను ఆశ్రయించినా పట్టించుకోని ప్రభుత్వం, చివరికి సుప్రీం కోర్టు కేంద్రానికి, నీట్‌ను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)లకు నోటీసులు జారీ చేశాక ఎట్టకేలకు విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించి రెండు చోట్ల అక్రమాలు జరిగినట్లు గుర్తించామని అంగీకరించారు. ఎన్‌టిఏను మెరుగు పర్చాల్సి ఉందని చెప్పుకొచ్చారు. అంతేతప్ప కుంభకోణంపై విచారణ జరిపిస్తామనికాని, అభ్యర్థులకు ఏవిధమైన న్యాయం చేస్తామనికాని తెలపలేదు. నీట్‌లో అక్రమాలు అవేవో సాధారణంగా చోటు చేసుకున్న చిన్న తప్పులన్నట్లు పేర్కొన్నారు తప్ప కించిత్తు పశ్చాత్తాపం వ్యక్తీకరించలేదు. మంత్రి నుంచి ఇన్నాళ్లకు వెలువడిన పేలవమైన స్పందనబట్టి నీట్ స్కాంను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కేందుకు తయారుగా ఉందని అర్థమవుతుంది. నీట్‌లో అవకతవకలే జరగలేదని కేంద్రం చెబుతూ వచ్చింది. బిజెపి ఏలుబడిలోని గుజరాత్‌లో అవకతకలు జరిగాయని పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడంతో ఒక్కసారిగా అక్రమాల పుట్ట పగిలినట్లయింది. ప్రైవేటు కోచింగ్ సెంటర్ల, ఉపాధ్యాయులపై కేసులు నమోదు చేశారు. ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ కూడా చేశారు. మరోవైపు ఎన్‌డిఏ పాలనలోని బీహార్‌లో ప్రత్యేకంగా సిట్‌ను వేసి దర్యాప్తు చేయిస్తున్నారు. ఇప్పటికి 13 మందిని అరెస్ట్ చేశారు. వారిలో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారూ ఉన్నారు. దీన్నిబట్టి చూస్తుంటే బిజెపి, దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల కేంద్రంగా నీట్ స్కాం విస్తరించినట్లు అర్థమవుతోంది. గతంలో మధ్యప్రదేశ్‌లో శివ్‌రాజ్‌సింగ్ ప్రభుత్వంలో ఉద్యోగాల నియామకాల్లో జరిగిన వ్యాపం కుంభకోణం గుర్తుకొస్తోంది. కాగా కోర్టుల్లో విచారణ సందర్భంగా వెల్లడవుతున్న 'నీట్' అక్రమాలు అందరినీ నివ్వెరపరుస్తున్నాయి. 67 మంది అభ్యర్థులకు 720 మార్కులొచ్చాయి. వారిలో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన అరుగురు ఉన్నారు. ఒఎంఆర్ షీట్లలో ఒక విధంగా స్కోరింగ్ కార్డుల్లో మరొక విధంగా మార్కులొచ్చాయి. అనూహ్యమైన రీతిలో కటాఫ్ మార్కులు, సగటు మార్కులు పెరిగాయి. ఈ అక్రమాలు మచ్చుకు మాత్రమే. నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిపిస్తే మరెన్నో అక్రమాలు వెలుగు చూడొచ్చు.

వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా ఒకే ఎంట్రన్స్ టెస్ట్ ఉండాలంటూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ యాక్ట్‌ను 2019లో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చింది. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)ను ప్రవేశపెట్టింది. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో నీట్ సరైనది కాదని పలు రాష్ట్రాలు అభ్యంతరం పెట్టాయి. సామాజిక న్యాయానికి, అభ్యర్థులకు, పేదలకు, గ్రామీణ విద్యార్థులకు నష్టమన్న ఆందోళనలు బలంగా వ్యక్తమయ్యాయి. ప్రైవేటు కోచింగ్ సెంటర్ల దోపిడీకి అవకాశం ఇవ్వడమేనన్న విమర్శలూ వచ్చాయి. అయినా బిజెపి సర్కారు పెడచెవినపెట్టి తాను అనుకున్నది చేసింది. ఆచరణలో ఆ ఆందోళనలన్నీ నిజమయ్యాయి. ఎన్‌టిఏ పనితీరు లోపభూయిష్టంగా తయారైందని పేపర్‌లీక్, ఇతర అవకతవకలు, అక్రమాలు స్పష్టం చేస్తున్నాయి. మే 5న నిర్వహించిన నీట్ పరీక్షను 24 లక్షల మంది రాశారు. వారి భవిత అగమ్యగోచరం కావడం బాధాకరం. సుప్రీం, లేదా హైకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపిస్తేనే కుంభకోణం, దానితో సంబంధం ఉన్న వారి గుట్టు రట్టవుతుంది. కనీసం న్యాయస్థానం నియమించిన వారితోనైనా విచారణ జరిపిస్తే న్యాయం న్యాయం జరిగే వీలుంది. సిబిఐ అంటే, ఈ మధ్య కాలంలో ఆ సంస్థను మోడీ సర్కారు ఏ విధంగా ఆడిస్తున్నదీ చూస్తున్నాం. మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా సర్వోన్నత న్యాయస్థానానికి నిజం చెప్పి సమగ్ర దర్యాప్తునకు ముందుకు రావడం బాధ్యత అనిపించుకుంటుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# గ్రీన్ యాపిల్ తింటే ఆరోగ్య ప్రయోజనాలెన్నో!



గ్రీన్ యాపిల్ తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈకాలంలో విరివిగా లభించే గ్రీన్స్ యాపిల్స్ తింటే ఆరోగ్యానికి మంచిది. ముఖ్యంగా మధుమేహగ్రస్తులు వీటిని తీసుకోవచ్చు. ఇవి షుగర్ లెవల్స్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. గ్రీన్ యాపిల్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల జీర్ణక్రియ సమస్యలను, మలబద్ధక సమస్యల్ని నివారిస్తుంది. ఇందులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా రక్షిస్తుంది. గ్రీన్ యాపిల్‌లో పోటాషియం మెండుగా ఉంటుంది. ఇది గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. అలాగే రక్తపోటును తగ్గిస్తుంది. గ్రీన్ యాపిల్స్‌లో తక్కువ కేలరీలు ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవాళ్లు ఈ ఫ్రూట్స్‌ని తింటే.. తక్కువ కాలంలోనే బరువు తగ్గుతారు అని వైద్యులు సలహా ఇస్తున్నారు.

## బిజినెస్ వాయిస్

# నింగినంటుతున్న నివాసాల అద్దెలు



ప్రజల ఆదాయాల్లో పెరుగుదల లేకపోయినప్పటికీ.. నివాస అద్దెలు మాత్రం నింగిని అంటుతున్నాయి. గడిచిన ఐదేళ్లలో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో అద్దెలు 64 శాతం పెరిగాయని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ అనరాక్ వెల్లడించింది. 2019 నుంచి దేశంలో వేగంగా అద్దెలు పెరిగాయని తెలిపింది. అనరాక్ రిపోర్ట్ ప్రకారం.. దేశంలోని ఢిల్లీ-ఎన్‌సిఆర్, ముంబయి మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్), చెన్నరు, కోల్‌కత్తా, పూణె, హైదరాబాద్, బెంగళూరు తదితర ఏడు ప్రధాన నగరాల్లో 1,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న రెండు పడక గదుల ఇంటి అద్దెలు భారీగా ఎగిశాయి. దేశ రాజధాని సమీపంలోని నేషనల్ కాపిటల్ రీజియన్ (ఎన్‌సిఆర్)లో 2018-19లో రూ.15,500గా ఉన్న సగటు అద్దె.. గడిచిన 2023-24 నాటికి 63.3 శాతం పెరిగి రూ.25,000కు చేరింది. దక్షిణ ఢిల్లీలో అద్దెలు 43.5 శాతం పెరిగి రూ.19,500 నుంచి రూ.28,000కు చేరాయి. ముంబయి మెట్రోపాలిటన్ రీజియన్‌లోని చెంబూర్‌లో రెండు పడక గదుల ఇంటికి అత్యధికంగా రూ.63,500 సగటు అద్దె చోటుచేసుకుంది. ఇక్కడ 2019లో రూ.45,000గా ఉన్న అద్దెతో పోల్చితే 41.1 శాతం పెరుగుదల నమోదయ్యింది. బెంగళూరులోని సర్జాపూర్ రోడ్‌లో సగటు అద్దె రూ.35,000కు చేరింది. 2019లో ఇక్కడ అద్దె రూ.21వేలుగా ఉంది. ప్రస్తుత ఏప్రిల్ - జూన్ త్రైమాసికంలో ఇప్పటి వరకు నివాస గృహాల అద్దెల్లో 2-4 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. మార్చి త్రైమాసికంలో 4-9 శాతం వరకు పెరిగాయని అనరాక్ రిపోర్ట్ పేర్కొంది. 2024 జూన్ త్రైమాసికం(క్యూ2)లో నోయిడా సెక్టార్_150లో అద్దెలు సగటున 4 శాతం పెరగ్గా.. మార్చి త్రైమాసికంలో 9 శాతం పతనం చోటు చేసుకుంది. క్యూ2లో గూర్‌గావ్, ద్వారకలో అద్దెలు 3 శాతం, 2 శాతం చొప్పున పెరిగాయి. మార్చి త్రైమాసికంలో హైదరాబాద్‌లోని హైటెక్‌సిటీ, గచ్చిబౌలి ప్రాంతాల అద్దెల్లో 5 శాతం పెరుగుదల ఉండగా.. జూన్ త్రైమాసికం అద్దెల్లో 3 శాతం పెరుగుదల నమోదైంది. " జూన్ త్రైమాసికంలో సాధారణంగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో కొత్త సిబ్బంది నియామకం కారణంగా అద్దెలు ఇతర త్రైమాసికాల కంటే ఎక్కువగా పెరుగుతాయి" అని అనరాక్ గ్రూప్ వైస్ ఛైర్మన్ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ ఏడాది కొత్త నివాసాలు పెరుగుతున్న నేపథ్యంలో అద్దెల్లో తగ్గుదల ఉండొచ్చన్నారు. దేశంలోని ఏడు అతిపెద్ద నగరాలు 2024లో 5.31 లక్షల కొత్త యూనిట్లను డెలివరీ చేయబోతున్నాయని అనరాక్ అంచనా. ఇది 2023లో డెలివరీ చేయబడిన 4.35 లక్షల యూనిట్ల కంటే 22 శాతం ఎక్కువ. ఈ ఏడాది అత్యధిక యూనిట్లు ముంబయి మెట్రోపాలిటన్ రీజియన్‌లో 1,60,900, ఆ తర్వాత ఎన్‌సిఆర్ పరిధిలో 1,44,397 యూనిట్లు, పూణెలో 97వేల చొప్పున నివాసాలు అందుబాటులోకి రానున్నాయని అనరాక్ అంచనా వేసింది.

## హెల్త్ వాయిస్

# చర్మ సమస్యలు పోవాలంటే



వర్షాకాలంలో సహజంగానే అనారోగ్య సమస్యలు ఎక్కువ. వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ వ్యాధులు చుట్టుముడుతుంటాయి. మరోవైపు చర్మ సంబంధిత సమస్యలు కూడా ఎక్కువగా ఉంటాయి. వర్షపు నీరు, ఉక్కపోత, చెమట కారణంగా చర్మంపై దద్దుర్లు, దురద ప్రధానంగా కన్పిస్తుంటుంది. అయితే కొన్ని వంటింటి చిట్కాలతో సులభంగానే ఈ సమస్యల్నించి గట్టెక్కవచ్చంటున్నారు చర్మ వైద్య నిపుణులు. స్నానానికి ముందు ఒక స్పూన్ బేకింగ్ సోడాలో నిమ్మరసం పిండుకుని మిశ్రమంగా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్నానానికి ముందు మొత్తం శరీరానికి మర్దనా చేసి 15-20 నిమిషాలుంచాలి. ఆ తరువాత స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల దురద సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. ఒక గిన్నెలో వేడి నీళ్లు తీసుకొని అందులో వేపాకులు వేయాలి. ఆ నీళ్లను స్నానం చేసే నీళ్లల్లో కలుపుకుని స్నానం చేయాలి. ఇలా వారానికి 3 సార్లు చేస్తే దురద సమస్యల్నించి గట్టెక్కవచ్చు. చర్మ సంబంధిత సమస్యల్ని దూరం చేసేందుకు కొబ్బరి నూనె అద్భుతమైన ఔషధంగా చెప్పవచ్చు. సీజన్‌తో సంబంధం లేకుండా ఎప్పుడైనా స్నానానికి ముందు కొబ్బరినూనెను శరీరానికి మర్దన చేసుకుంటే చర్మానికి పోషక గుణాలు అందించడమే కాకుండా ఇన్‌ఫెక్షన్ నుంచి దూరం చేస్తుంది.

# శివారుకు సాగునీరు కష్టమే!

కాలువల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో ఆయకట్టు శివారు భూములకు సాగునీరు అందుతుందా? వర్షాలు వస్తే ముంపు నుంచి పంటను కాపాడుకోగలుగుతామా? అనే సందేహాలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రైతులను వెంటాడుతున్నాయి. రుతుపవనాలు అనుకున్నట్టే కదులుతున్నాయి. వర్షాలు కూడా పడుతుండడంతో ఖరీఫ్ పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే దుక్కి పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. మరో వారం పది రోజుల్లో నాట్లు కూడా వేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలో సాగునీటి అవసరం చాలా ఉంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గోదావరి కాలువలు, ఏలేరు, పుష్కర, పిబిసి కాలువల ద్వారా సాగునీటి సరఫరా జరుగుతోంది. ఒక్క గోదావరి కాలువల పరిధిలోనే నాలుగు లక్షల ఎకరాలకుపైగా ఆయకట్టు ఉంది. మెట్టలో ఏలేరు, పుష్కర, పిబిసి, సుద్ధగడ్డ కాలువల పరిధిలో మరో 1.20 లక్షల ఎకరాలకుపైగా పంటలు సాగవురతుంటాయి. గోదావరి డెల్టా కాలువలకు ఈ నెల ఒకటో తేదీ నుంచి నీటిని విడుదల చేస్తున్నా నేటికీ శివారు ఆయకట్టు పరిధిలోని సుమారు 42 వేల ఎకరాలకు నీరు చేరలేదు. తూర్పు డెల్టా ప్రధాన కాలువ కడియం లాకుల దిగువన పూర్తిగా పూడికతో నిండిపోయింది. సామర్లకోట, పెద్దాపురం మండలాలకు తాగునీరు, సామర్లకోట, అనపర్తి, బిక్కవోలు మండలాలకు ఈ కాలువ నీరే అందించాల్సి ఉంది. ఈ కాలువ కింద 62,453 ఎకరాల ఆయకట్టు ఉంది. పూడికతీత పనులు చేపట్టకపోవడంతో శివారు ఆయకట్టు భూములకు సాగునీరు అందే పరిస్థితి కనిపించట్లేదు. సెంట్రల్




డెల్టాకు సంబంధించి కొత్తపేట నుంచి ముక్కామల వరకూ కాలువ పూడికతో కుచించుకుపోయింది. 2.10 లక్షల ఎకరాలకు ఈ కాలువ నీరే శరణ్యం. ఇక్కడి డ్రెయిన్లు గుర్రపుడెక్క, చెత్తతో నిండిపోయాయి. పిఠాపురంలో ఏలేరు కాలువ పూడికతీత పనులు జరగక సాగునీరు ప్రవహించే పరిస్థితే కనిపించట్లేదు.

**కానరాని క్లోజర్ పనులు :** రాష్ట్ర ప్రభుత్వం క్లోజర్ పనులకు మంగళం పలికింది. గోదావరి డెల్టా కింద ఉభయగోదావరి జిల్లాల్లో పది లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ నుంచి తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాల్వల ద్వారా సాగు నీరు సరఫరా అవుతుంది. తూర్పు డెల్టాలో 268.6 కిలోమీటర్లు, మధ్య డెల్టాలో 226.83 కిలోమీటర్ల మేర ప్రధాన కాలువలు ఉన్నాయి. కాలువల్లో పూడికతీత పనులకు ఎన్నికల కోడ్‌కు ముందుగానే జనవరిలో అధికారులు ప్రతిపాదనలు పంపారు.

## కిసాన్ వాయిస్

# జలాశయాల్లోకి వరద నీరు



గతేడాది తీవ్ర వర్షాభావం వల్ల పలు ప్రాజెక్టులు కనిష్ట నిల్వలకు నీటి మట్టాలు పడిపోయాయి. ఈ ఏడాది జూన్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాల రాకతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడడంతో జలశయాల్లోకి వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో రైతులు ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది జలాశయాల నీటి నిల్వ పెరగనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. తుంగభద్ర జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 105.78 టిఎంసిలు కాగా గతేడాది ఇదే సమయానికి 5.029 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం జలాశయంలో 5.59 టిఎంసిల నీరు నిల్వ ఉంది. తుంగభద్ర జలాశయ గరిష్ట నీటి మట్టం 1633 అడుగులు కాగా ప్రస్తుతం నీటి మట్టం 1582.13 అడుగులుగా ఉంది. గతేడాది ఇదే సమయానికి నీటి మట్టం 1581.10 అడుగులుగా ఉంది. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వరద నీరు వచ్చి తుంగభద్ర జలాశయంలోకి చేరుతోంది. ప్రస్తుతం 3215 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వచ్చి చేరుతోంది. గతేడాది ఇదే సమయానికి 405 క్యూసెక్కుల నీరు మాత్రమే వచ్చి చేరింది. గత పదేళ్ల సరాసరి ఇన్‌ఫ్లో 1501 క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం జలాశయంలోకి ఎగువ నుంచి వరద నీరు రావడం లేదు. ఈ నెల 10న ఒక్క రోజు సుంకేసుల నుంచి 4052 క్యూసెక్కుల నీరు వచ్చి ఆగిపోయింది. శ్రీశైలం జలాశయ గరిష్టనీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 809 అడుగులుగా ఉంది. గతేడాది ఇదే సమయానికి జలాశయ నీటి మట్టం 809 అడుగులుగానే ఉంది. జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 215.807 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 33.7180 టిఎంసిల నీరు నిల్వ ఉంది. గతేడాది ఇదే సమయానికి జలాశయ నీటి నిల్వ 33 టిఎంసిలుగా ఉంది. ప్రస్తుతం జలాశయం నుంచి మహాత్మగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1283 క్యూసెక్యుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం కుడి, ఎడగ గట్టు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. గాజులదిన్నె ప్రాజెక్టు (దామోదరం సంజీవయ్య సాగర్)కు వరద నీరు వచ్చి చేరుతోంది. హంద్రీనదిపై ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ప్రస్తుతం 800 క్యూసెక్కుల నీరు గాజులదిన్నె ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్నాయి. జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 4.5 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం నీటి నిల్వ 0.9 టిఎంసిలుగా ఉంది.

# సాయంపై రైతు ఉత్కంఠ



పెట్టుబడి సాయం కోసం ఖరీఫ్ రైతు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నాడు. ఎన్నికల అనంతరం గురువారం రాష్ట్రానికి నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం, మంత్రి మండలి ఏర్పాటు ముగియడంతో అన్నదాతల్లో ప్రభుత్వం అందించే ఆర్థిక సాయంపై ఊహాగానాలు మొదలయ్యాయి. దానికితోడు సోమవారం ప్రధానిగా మోడీ తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తూ రైతులకు 'పిఎం కిసాన్' 17వ కిస్తు (ఈ ఆర్థిక సంవత్సరం తొలి కిస్తు) విడుదల ఫైల్‌పై తొలి సంతకం చేయడంతో రైతుల్లో పెట్టుబడి సాయంపై చర్చలు జోరందుకున్నాయి. టిడిపి తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 'సూపర్ సిక్స్' హామీల్లో రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం అనేది ప్రధానమైనది. ప్రస్తుతం ఈ అంశంపైనే వ్యవసాయదారుల్లో ఆసక్తి నెలకొంది. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం సచివాలయంలో బాధ్యతల స్వీకరణ సందర్భంగా చేసే తొలి ఐదు సంతకాల్లో 'రైతులకు ఆర్థిక సాయం' ఫైలు లేదని సమాచారం. నైరుతి రుతుపవనాలతో రాష్ట్రంలో వర్షాలు పడుతుండటంతో రైతులు ఖరీఫ్ పంటల సాగుకు సంసిద్ధమ వుతున్నారు. ముంగిట్లోనే ఏరువాక పౌర్ణమి ఉంది. ఆ రోజున లాంఛనంగా రైతులు వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు. కరువు, తుపాన్‌తో గతేడాదంతా భారీ నష్టాలు చవిచూసిన రైతులు పెట్టుబడుల కోసం వెతుక్కుంటున్నారు. ప్రభుత్వం ఇస్తామన్న ఆర్థిక సాయంకేసి ఆశగా ఎదురు చూస్తున్నారు.

విడిగానా? కలిపేనా : వైసిపి సర్కారు నవరత్నాల్లో భాగంగా ఏడాదిలో మూడు కిస్తుల్లో రైతు భరోసా పేరిట రూ.13,500 రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసింది. అందులో రూ.6 వేలు కేంద్రానివి కాగా రూ.7,500 రాష్ట్ర ప్రభుత్వానివి. అందుకే 'వైఎస్‌ఆర్ రైతు భరోసా- పిఎం కిసాన్' అని ఆ పథకానికి పేరు పెట్టి అమలు చేసింది. వైసిపి వలే టిడిపి ప్రభుత్వం కూడా పిఎం కిసాన్‌తో కలుపుకొని రూ.20 వేలు ఇస్తుందా? లేదంటే తాను చెప్పిన విధంగా రాష్ట్ర ఖజానా నుంచి మొత్తం రూ.20 వేలూ అందిస్తుందా అనే విషయాలపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. అలాగే విడతల్లో ఇస్తుందా, ఒకే సారి ఇస్తుందా అనేదానిపైనా ప్రభుత్వంలో అవగాహన లేదు. కేంద్రంతో కలపకుండా ఉంటే రైతులకు ఏడాదికి రూ.26 వేలు అందుతాయి.

**నిబంధనలు ఖరారు కావాలి :** 2019 ఎన్నికల ముందు మోడీ ప్రభుత్వం పిఎం కిసాన్ మొదలు పెట్టింది. కౌలు రైతులకు సాయం లేదంది. అదే సమయంలో టిడిపి సర్కారు 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ప్రకటించింది. పిఎం కిసాన్‌తో కలిపి రైతులకు పెట్టుబడి సాయం చేస్తామని అప్పట్లో జిఓ కూడా ఇచ్చింది. కౌలు రైతులకు రాష్ట్ర ఖజానా నుంచి ఇస్తామంది. అప్పటికే ఎన్‌డిఎ నుంచి టిడిపి వైదొలిగింది. ప్రస్తుతం తమది ఎన్‌డిఎ ప్రభుత్వమని టిడిపి ప్రకటించింది. అలాంటప్పుడు కేంద్ర పథకంతో కలిపే అమలయ్యే అవకాశం ఉందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మొదటి నుంచీ మోడీ ప్రభుత్వం కౌలు రైతులకు సాయం చేయలేదు. వైసిపి సర్కారు కౌలు రైతులకు రాష్ట్ర ఖజానా నుంచి ఇస్తామన్నా నామమాత్రంగానే ఇచ్చింది. టిడిపి సర్కారు కౌలు రైతులకు ఇస్తుందా అనే విషయంపై సైతం స్పష్టత లేదు. రైతులకు ఆర్థిక సాయంపై ప్రభుత్వం విధి విధానాలు రూపొందించి ఉత్తర్వులిస్తేనే స్పష్టత వస్తుంది. అర్హతలేమిటి, ఎంత మంది రైతులకు, కౌలు రైతులకు సాయం చేస్తారనేదీ ఉత్తర్వుల్లోనే వెల్లడవుతుంది. అందుకు సమయం పడుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/ జూన్/19/2024

www.viswam voice.com



### ఏ సంబంధం లేని వారిని అక్కుని చేరుకుంటున్న

# మానవియ ఐక్య సేవా వృద్ధాశ్రమం



**వృద్ధ ఆశ్రమం నిర్వహణకు స్థలం కేటాయించాలి.. గుర్తింపునకు నోచుకోని వృద్ధాశ్రమం**

**పట్టెడు అన్నం పెట్టని వృద్ధ తల్లితండ్రులను చూడని వారికి ఆశ్రయం ఇస్తున్న ఆశ్రమం**

**లేవలేని స్థితిలో ఉండే 45 మంది వృద్ధులకు ఆసరా**

**ప్రభుత్వానికి, దాతలకు వృద్ధాశ్రమ నిర్వాహకులు తానేటి శ్రీనివాస్ వినతి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వృద్ధుల జీవితం నేటి తరం వారసులకు శత్రువుగా మారుతున్నది. కనికరం లేని బిడ్డలు.. కడుపున మోసిన తల్లిదండ్రులను ఆశ్రమాల్లో వదిలేస్తున్నారు. మరికొందరు రోడ్డున వదిలేసి వెళ్లిపోతున్నారు. ఇంకొందరు ఇంట్లోనే ఉంచి నరకం చూపిస్తున్నారు. బంధాలు, బంధుత్వాలు, ప్రేమానురాగాలు ఆవిరై చివరకు కడుపున పుట్టినవారు అమ్మా నాన్నలకు పట్టెడు అన్నం పెట్టలేని దుస్థితికి చేరుకున్నారు. జీవితంలో ఎన్నో ఆటుపోట్లను చవిచూసి, విశేష అనుభవాల జ్ఞానంతో మలి సంజెలోకి చేరిన ఆ వృద్ధులు అందరూ ఉన్నా ఏకాకులుగా మిగులుతున్నారు. రోజురోజుకు వృద్ధాశ్రమాలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నదని సామాజిక కార్యకర్తలను చెబుతు న్నారు. రక్త సంబంధమే దూరం పెడితే ఇంక ఏ సంబంధం లేని వారిని అక్కుని చేర్చుకుంటు న్నది. ఇంట్లోని కష్టాలతో పోలిస్తే ఇక్కడ కొన్ని తక్కువేనంటూ వృద్ధులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

**వృద్ధుల కష్టాలు చూసి చలించిన తానేటి శ్రీనివాస్ వృద్ధాశ్రమం ఏర్పాటు :**

వృద్ధులు తమ మలిసంధ్యలో కష్టాలు పడకుండా సుఖంగా జీవించాలని లక్ష్యంతో రాజమండ్రి రూరల్ నామవరం బి బ్లాక్ లో మానవియ ఐక్య సేవా అసోషియేషన్ వృద్ధాశ్రమం తానేటి శ్రీనివాస్ ఏర్పాటు చేశారు. తన జీవితంలో వృద్ధులు పడుతున్న కష్టాలు దగ్గర నుంచి చూసిన తానేటి శ్రీనివాస్ చల్లించిపోయి కాటికి కాళ్లు చాపి ఉన్న వృద్ధులు చివరి రోజుల్లో అయినా కుటుంబ సభ్యులతో ఏ కష్టం లేకుండా సుఖ జీవనం సాగించాలని ఏకైక లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. 2016లో ముగ్గురు వృద్ధులతో ప్రారంభించిన ఈ వృద్ధాశ్రమం ప్రస్తుతం 45 మంది వరకు ఆశ్రయం పొందుతున్నారు. మంచానికే పరిమితమైన వృద్ధులను ఈ వృద్ధ ఆశ్రమంలో ఆశ్రయం కల్పిస్తారు. వృద్ధులకు భోజన వసతి వైద్య సేవలు అందిస్తారు. ఈ వృద్ధాశ్రమానికి ప్రస్తుతం దీర్ఘకాలిక వసతులు లేక వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. రేకుల షెడ్డులు, తాటాకు పాకలతో నిర్మించిన షెడ్లలోనే వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. చివరి అంకంలో ఉన్న వృద్ధులకు ఆశ్రయం కల్పించాలనే లక్ష్యంతో స్థలం అద్దెకు తీసుకొని ఆ ఉన్న స్థలంలో పాకలు, రేకుల షెడ్లు వేసి వృద్ధాశ్రమం నిర్వహిస్తున్నారు. ఈ ఆశ్రమానికి పూర్తిస్థాయిలో డోనర్ లేకపోవడం వల్ల ఆశ్రమ నిర్వహణ భారంగా మారిందని ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు నెలవారీ మందులు ఖర్చులకే అక్షరాల 20 వేలు రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. ఆర్ఎంపీ డాక్టర్ ద్వారా ప్రతినెల వృద్ధులకు బి.పి షుగర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులకు చెకప్ చేసి మందులు పంపిణీ చేస్తున్నట్లు తెల్పారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు కాయగూరలు వంట సామాగ్రి తదితర రేట్లు పెరగడం వలన వృద్ధుల ఆశ్రమ నిర్వహణ భారంగా మారి నిధుల కొరత ఏర్పడుతోందని తెలిపారు. వృద్ధాశ్రమంలో చేరిన వృద్ధులకు కుటుంబ ఉంటుందని అయితే కుటుంబ సభ్యులు వృద్ధులను ఆశ్రమంలో చేర్చి నెల,నెల వృద్ధులు అయ్యే ఖర్చులు పంపిస్తామని చిట్టి చేతులు దులుపుకుంటున్నారు కానీ వారికి మెయింటెనెన్స్ ఖర్చులు పంపించడం లేదని తెలిపారు. సేవా భావంతో ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమం నిర్వహణకు పర్మినెంట్ స్థలం కేటాయింపు తో పాటు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.





**వృద్ధాశ్రమంలో మృతి చెందిన మృతదేహాల కు వారు అనుసరించిన మతం ప్రకారం అంత్యక్రియలు :**

వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొంది మృతి చెందిన మృతదేహాలకు వారి వారి మత ఆచార ప్రాతిపదికన అంత్యక్రియలు నిర్వహిస్తామని ఆశ్రమ నిర్వాహకులు తానేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. వృద్ధాశ్రమానికి విరాళాలు, ఆర్థిక సహాయం చేయాలనుకునే దాతలు ఈ సెల్ 9493191238 నెంబర్ కి సంప్రదించాలని ఆయన కోరారు.

### సుబ్రహ్మణ్యస్వామి ఆలయ పునః నిర్మాణానికి

## దాతలు విరాళాలు




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ గ్రామానికి చెందిన కోసూరు చిన్నరావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సుబ్రహ్మణ్యస్వామికి లక్ష 116 రూపాయలు విరాళంగా అందించినట్లే ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం కోసూరు చిన్న రావు వారి తల్లిదండ్రులు స్వర్గీయ కోసూరి మాణిక్యాలు శ్రీమతి వీర వెంకాయమ్మ జ్ఞాపకార్థం కోరుకొండలో నూతనంగా పునః నిర్మిస్తున్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర ఆలయనికి విరాళం అందజేశారు. అదేవిధంగా బొరుసు త్రిమూర్తులు నాగమణి, బొరుసు బద్రి నారాయణ దుర్గ దంపతులు 10,116 రూపాయలు, కప్పల మాచరయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కప్పల శ్రీరంగ శ్రీనివాస్ విజయ కుమారి దంపతులు 5,116 రూపాయలు స్వామివారి ఆలయం నిర్మాణానికి విరాళాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతలకు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోసూరి దుర్గాప్రసాద్, కోసూరి సూర్య ప్రకాష్, బొరుసు బద్రి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### కార్మిక శాఖ మంత్రి సుభాష్‌ను కలిసిన విశ్వం వాయిస్ అధినేత


## ఖండవిల్లి సునీల్



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్:** మంత్రి వాసంశెట్టి సుభాష్ కు విశ్వం వాయిస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. అమలాపురం పార్లమెంటు పరిధిలో రామచంద్ర పురం నియోజకవర్గం ఎమ్మెల్యే గెలుపొంది మొదటిసారి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మంగళవారం సుభాష్ స్వగ్రామమైన అమలాపురం లో విశ్వం వాయిస్ అధినేత ఖండవల్లి సునీల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలాపురం టౌన్ రిపోర్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### నారాయణ స్కూలు

## కొత్త బ్రాంచి ప్రారంభం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక వి.ఎల్.పురం పప్పుల వారి వీధిలో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కొత్త బ్రాంచి ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. నైతిక విలువలతో కూడిన విద్యను అందించడంలో అగ్రగామి అయిన నారాయణ సంస్థలు ఇప్పటికే రాజమండ్రిలో అయిదుకి పైగా ఉండడం తెలిసిందే.అయితే వి.ఎల్. పురంలో కొత్తగా ఎలైట్ అనే ప్రోగ్రాంతో ఈ కొత్త బ్రాంచిని ప్రారంభించారు.దీనికి ముఖ్య అతిధులుగా అమలాపురం జోన్ ఏజియం శ్రీనివాసరెడ్డి, కాకినాడ -1 ఏజియం రాఘవేంద్ర, కాకినాడ -2 ఏజియం స్రవంతి, వెస్ట్ గోదావరి ఏజియం రామిరెడ్డి విచ్చేశారు. ప్రిన్సిపాల్ నీరజ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు,హెచ్.ఆర్, ప్రిన్సిపాల్స్, ఏఓలు, ఇతర టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

### వైసీపీ నేతలను

## నమ్మి మోసపోయాం

### మమ్మల్ని తిరిగి తీసుకోండి...

**ఎమ్మెల్యే పంతం నానాజీకు రాజీనామా చేసిన వలంటీర్ల విజ్ఞప్తి**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** 'అధికారంలోకి వచ్చేది మేమే. మీ ఉద్యోగాలకు ఢోకా లేదు. రాజీనామా చేసి ప్రచారంలో పాల్గొనండి. ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ఉద్యోగాల్లో చేరవచ్చు' అని చెప్పిన వైసీపీ నాయకుల మాటలు నమ్మి మోసపోయామని గ్రామ వలంటీర్లు ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల ముందు రాజీనామా చేసిన వలంటీర్లు కొందరు మంగళవారం ఎమ్మెల్యే పంతం నానాజీను ఆయన నివాసంలో కలిసి తమ దుస్థితిని వివరించారు. 'వైసీపీ నాయకుల ఒత్తిడి మేరకు రాజీనామా చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం ఉద్యోగాలు లేక ఉపాధి కోల్పోయామని ఇప్పుడు ఎలా బతకాలో తెలియడం లేదని, మమ్మల్ని తిరిగి వలంటీర్లుగా తీసుకోవాలి' అని వారు ఎమ్మెల్యే నానాజీకు విజ్ఞప్తి చేశారు. వాలంటీర్ల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తారని కాకినాడ రూరల్ నియోజ వర్గానికి చెందిన కొంత మంది వాలంటీర్లు పంతం నానాజీను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థకు వ్యతిరేకం కాదని, ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం పొందుతూ వైసీపీకు సేవలు చేసే వారిని మాత్రమే తమ వ్యతిరేకించమన్నారు. కొందరు వైసిపి మాయలో పడి ఆ పార్టీకి సేవ చేసేందుకు రాజీనామాలు చేసి మోసపోయారన్నారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు, మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే నానాజీ హామీ ఇచ్చారు.

### కార్మిక శాఖ మంత్రి సుభాష్‌ని కలసిన

## కిరాణా అసోసియేషన్ సభ్యులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పార్లమెంటు పరిధి రామచంద్రపురం నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ది కిరాణా అండ్ జనరల్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తిక్కిరెడ్డి రామకేశ్వరరావు, సెక్రటరీ తట్టువర్తి సూర్యనారాయణ రావు, కుప్పాల రామకృష్ణ, నిమ్మకాయల సుబ్బారావు, రావూరి దొరబాబు, తుమ్మలపల్లి పుల్లేశ్వరరావు, వంకాయల గంగాధర గుప్తా, ఆలవెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## 2024 నీట్ పరీక్ష స్కాం కేసుని ఈడికి అప్పగించాలి

**కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి : ఏపీఐడీసీ స్టేట్ మాజీ డైరెక్టర్ కానుబోయిన సాగర్**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** దేశవ్యాప్తంగా నీట్ ఎగ్జామ్స్ స్కాం అయిందని ఇంచుమించుగా 25 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తు బజారులలో పడిపోయిందని దేశవ్యాప్తంగా ఆందోళన జరుగుతున్నవి,నీట్ ఎగ్జాం వ్రాయాలంటే లాంగ్ టర్మ్ ,షార్ట్ టర్మ్ అలా లక్షల లక్షలు చెల్లించి కోచింగ్ తీసుకొని ఇంచుమించుగా 15 గంటల నుంచి రోజుకి 18 గంటలు చదివి రాసే పరీక్ష అని విద్యార్థులు ఆందోళన చేపడుతున్నారు. విద్యార్థులు. అలా చదివి మెరిట్ లో సీటు వస్తే మెరిట్ గానే దేశ ప్రజలకి అత్యున్నతమైన వైద్య సేవలు అంద చేయగలరని లేనిచో ప్రజలకు చేసే వైద్య పరీక్షలలో ప్రజల నష్టపోతారని అర్హత లేని వాళ్ళు ర్యాంకులు తీసుకున్న చదువుకుంటే రేపు ప్రజలకు ఎలాంటి వైద్యం అందిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు నిపుణులు వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు.ఇది ఇలావుంటే మంగళవారం ఈ విషయం పై సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందని సుప్రీంకోర్టు వారు ఎన్ టి ఏ( నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నోటీసులు పంపించిందని వచ్చే నెల 8వ తేదీ వాయిదా ఉందని,ఈ లోపల విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుందో వారు ఏమైపోతారో ఎలాంటి దారులకి వారు ఎంచుకుంటారు అని తల్లిదండ్రులు చాలా రకాలుగా ఆందోళన పడుతున్నారు.విద్యార్థులు




ఈరోజు వాళ్ళ మొదట విమర్శ ఒక హర్యానా ఎగ్జామ్ సెంటర్ లోనే ఎనిమిది మందికి హై మెరిట్ ర్యాంక్స్ రావడం అనుమానాలకి దారితీస్తుందని, 720 మార్కులకి 720 మార్కులు 67 మంది ఇలా ర్యాంక్స్ రావడం అంటే చాలా కష్టమని ఎటువంటి పరిస్థితులు అలా జరగదని నిపుణులు సైతం వారి అనుభవాలు తెలియజేస్తున్నారు.నీట్ పరీక్ష ఆరోజు రెండు గంటలకు మొదలు అయితే కేవలం ఒకటిన్నర గంట లోపలే పేపర్ లీక్ అయిపోయింది అని దేశవ్యాప్తంగా ఆందోళన చెందుతున్నారు పరీక్ష రాసిన విద్యార్థులు ఇంచుమించుగా 6000 సెంటర్స్ లో పరీక్షలు నిర్వహించారు 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్న ఎన్ టి ఏ మీద చర్యలు తీసుకోవాలని,మళ్లీ పరీక్ష నిర్వహించాలని నిర్వహించిన పక్షంలో దేశం విలువ గలిగిన డాక్టర్స్ ని కోల్పోతుందని . కష్టపడి చదివిన విద్యార్థులము సైతం మానసిక ఆందోళనకు గురి అవుతామని వారు కోరుచున్నారు. ఎన్ టి ఏ జనరల్ గా నీట్ రిసల్ట్ జూన్ 14 ఉంటే, ఎన్ టి ఏ వారు జూన్ 4%ష్ట్ర% 2024 రోజునే (జనరల్ ఎలక్షన్స్ ) విడుదల చేశారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు అంటే మీడియా చానల్స్ ఎలక్షన్స్ మీదే ఏకాగ్రత చేస్తారని అంచనాతో నీట్ ఎగ్జామ్స్ మీద ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రపంచానికి తెలియదని మీడియా ఎవరు ఎక్కువ ఏకాగ్రత ఇలాంటి సమస్యల మీద చేయరని పకడ్బందీగా ఎన్ టి ఎ వారు ముందస్తు ప్రణాళిక ప్రకారం చేశారని విద్యార్థి సంఘాలు ఆరోపణలు వినిపిస్తూ ఉన్నాయి దేశవ్యాప్తంగా కావున విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి తల్లిదండ్రుల మానసిక ఒత్తిడిని పర్సనల్ లోకి తీసుకొని అర్థం చేసుకొని . కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, నీట్ ఎగ్జామ్స్ స్కాం ఇలాంటి కేసులు ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ కి అప్పజెప్పాలని కేంద్ర ప్రభుత్వము కు విజ్ఞప్తి చేశారు.మన అందరి బాధ్యతగా ఇలాంటి సమస్యలు అన్ని రాజకీయ పార్టీలు పార్టీలకు అతీతంగా స్పందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకి అందరమూ వెన్నుదన్నుగా నిలబడాలని అన్ని పార్టీల వారిని కోరారు.

## అగ్ని ప్రమాద బాధితురాలుకి ఆర్థిక సాయం

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ 50 వేలు నగదు అందజేత

**జనసేన ఇంచార్జి చంద్రశేఖర్ చేతులమీదుగా పంపిణీ**

**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్** కాజులూరు మండలం శీలగ్రామంలో అగ్ని ప్రమాద బాదిరాలుకి ఇచ్చిన ఆర్థిక హామీనీ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పుట్టినరోజు పురస్కరించుకుని అందజేసి ఆయన ఇచ్చిన హామీని నిలబెట్టు కున్నారు.ప్రస్తుత మంత్రి శుభాష్ గత ఎన్నికలు అయిన తరువాత శీలగ్రామంలో బండారు చంద్రావతికి చెందిన ఇల్లు అగ్నికి ఆహుతై సర్వం కోల్పోయింది .దీంతో విషయం తెలిసిన సుభాష్ వాసంశెట్టి సుభాష్ గ్రామంలో స్థానిక పార్టీ శ్రేణులుతో నిరాశ్రయులైన ఆకుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం శుభాష్ ఆకుంబానికి అండగా ఉంటామని చెప్పి నాడు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. దీంతో గతంలో శుభాష్ ప్రకటించిన ఆర్థిక సహాయం మంత్రి హెూదాలో ఆకుటుంబానికి 50రూపాయలు నగదును అందజేశారు.ఈరోజు మంత్రి శుభాష్ పుట్టిన రోజు సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ శీలగ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గోని.మంత్రి సుభాష్ అందజేసిన 50 వేల రూపాయలు నగదును స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి వెళ్ళి బాదితురాలు చంద్రావతి కి అందజేశారు. దీంతో మంత్రి శుభాష్ హౌనత్యానికి గ్రామంలో పలువురు అబినందించారు.కాగా బాదిరాలు బండారు చంద్రావతి మంత్రి శుభాష్ కు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.అలాగే గ్రామంలో రాష్ట్ర కార్మికశాఖ,ఫ్యాక్టరీస్, ఇన్సూరెన్స్ మరియు మెడికల్ సర్వీసెస్ శాఖ



మంత్రి వాసంశెట్టి సుభాష్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం కేక్ కటింగ్, కొంతమంది పేదలకు కిరాణా,కాయగూరలు ఇవ్వగా మంగళవారం స్థానిక హైస్కూల్,ఎలిమెంటరీ స్కూల్లో పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. కనకాల బుల్లీశ్వర ప్రసాద్ ఎన్ఆర్ఐ ఈ కార్యక్రమానికి ఆర్థిక సహయం చేసారు. ఈకార్యక్రమంలో అన్యం శ్రీరామ్, గరగ కొండలరావు, మాధవరపు చందర్రావు, కూనపురెడ్డి శివకృష్ణ, వాసిరెడ్డి శ్రీను, మందపల్లి పండు, వాసిరెడ్డి వీరబాబు, జనసేన,టిడిపి,బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. కాగా ఆర్థిక సహాయం అందించిన వారిలో మండల జనసేన యువత అద్యక్షులు కూనపరెడ్డి శివకృష్ట, జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాసు,గరగా కొండలరావు, ఎం.సత్యనారాయణ, తిరుపతిరావు,కోదండ పాణి ,వాసురెడ్డి వీరబాబు, మాదవరపు శేఖర్, వాసురెడ్డి శ్రీ ను,పలువురు కూటమి శ్రేణు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వపాలనలో ఎదుర్కొన్న సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు

### ఐటీ మంత్రి లోకేష్‌ల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ



**కొత్తపేట,విశ్వం వాయిస్ న్యూస్ :**
మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానం దరావు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ హామీ ఇచ్చారు. వాడపాలెం గ్రామంలో వారి స్వగృహముల నందు మంగళవారం ఆత్రేయపురం, ఆలమూరు, రావులపాలెం మండలాల మీసేవ నిర్వాహకులు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు లను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ నా విజయానికి అందరూ కృషిచేశారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మీ సేవ నిర్వాహకులు గత ప్రభుత్వపాలనలో ఎదుర్కొన్న సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ ల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మీసేవ కేంద్రాలలో ఎప్పటి నుంచో ఉన్న పౌర సేవలను వైసీపీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా తొలగించడం వల్ల ప్రజలు అనేక ఇక్కట్లు పడడమే కాకుండా మీ సేవ నిర్వాహకులు ఉపాధి కోల్పోయారని వారు వాపోయారు. కనీసం మా సమస్యలు చెప్పుకోవడానికి కూడా అవకాశం ఇవ్వకుండా నిరంకుశ పాలన చేశారని నిర్వాహకులు ఆవేదన వ్యక్తంచేశారు. న్యాయం చేయాలని కోరగా ఎమ్మెల్యే సత్యానందరావు స్పందించారు. మీ సేవ నిర్వాహకులు తణుకు కొండలరావు,సత్తి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి,నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి,ఆచంట శ్రీనివాసు, అంగర సింగిబాబు,దివాకర్, శంకర్,కె.ప్రసాద్,యు.వెంకటేశ్వరరావు,ఎం ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ

### సహకరించిన దాతలకు కృతజ్ఞతలు



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్:**
దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో గత కొన్ని ఏళ్లుగా సేవా కార్యక్రమాల్లో వివిధ అవసరార్థులకు సేవలందిస్తూ వీరి వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్నాము అని దేవక్తి చిలిపి సోషల్ సర్వీస్ అధినేత అబెద్నగో ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా అబెద్నగో మాట్లాడుతూ దివ్యాంగుల సేవలో భాగంగా సోమవారం సాయంత్రం ఉభయ గోదావరి జిల్లాలలోని రాజమండ్రి,నల్లజర్ల, కొవ్వూరు, కుమారదేవం,పంగిడి,గౌరీపట్నం,దేవరపల్లి, ఎర్నగూడెం,తొక్కి రెడ్డిగూడెం, దొండపూడి పట్టిసీమ,మరియు రాజోలు,విజయవాడ, వివిధ ప్రాంతాలకు చెందిన 17 మంది వికలాంగులకు చాలా విలువైన కృత్రిమ అవయవాలు అందించడానికి ఏ.ఎస్.ఓ జోడాల వెంకటేశ్వరావు సహకారంతో 27 మంది హైదరాబాద్ వెళ్లి రావడానికి దాతలు ఆర్థిక సహాయం అందించారు. దాతల ఆర్థిక చేసే సహాయం మరువలేనిదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతి నిధులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్తిపాటి అబెద్నగో ధన్యవాదములు తెలియజేసారు కృత్రిమ అవయవాలు కావలసినవారు మా ఫోన్ నెంబర్ కు 9391089381 నేరుగా సంప్రదించవచ్చు అని కోరారు.

# టిడిపి సీనియర్ నేత వర్ల రామయ్యకు

### గవర్నర్ పదవి ఇచ్చి గౌరవించాలి

### టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ పెదపూడి శ్రీనివాస్ మాదిగ సామాజిక వర్గానికి గవర్నర్ ఇవ్వాలి



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :**
రాజకీయాలపై మక్కువతో చేస్తున్న పోలీసు ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ చేసి తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీలో అనేక హోదాలలో అనేక పదవులను అవలీలగా నిర్వహించిన వర్ల రామయ్య కు న్యాయవిద్యను కూడా పూర్తి చేసి ఉన్నందున ఎన్డీఏ కూటమి మిత్రపక్షంగా టిడిపి తో భర్తీ చేయనున్న గవర్నర్ పదవి మాదిగ ఐకాన్ గా పార్టీలో కొనసాగుతున్న వర్ల రామయ్య కు గవర్నర్ ఇవ్వాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం కే పెదపూడి గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు పత్రిక ప్రకటనలో తెలిపారు. గతంలో లోక్ భ స్పీకర్ ఎస్సీ లో మాల సామాజిక వర్గానికి ఇప్పించినందున తిరిగి మరలా ఇప్పుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో వర్ల రామయ్య కు గవర్నర్ పదవి ఇప్పిస్తే ఎస్సీ సామాజిక వర్గంలో మాదిగ కులానికి కూడా సమన్యాయం సామాజిక పరిగణలోకి తీసుకోవాలని పెదపూడి శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు. గతంలో రామయ్యకు టిడిపి నుండి రాజ్యసభకు వెళ్లి అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారిన నిరుత్సాహపడక తన మాటలతో తుటాలతో వైసిపి పార్టీని చీల్చి చెండాడిన రామయ్యను గవర్నర్‌గా నియమించడం ద్వారా మాదిగ సామాజిక వర్గం మరింత ఉత్సాహంతో పార్టీకి అంకిత భావంతో సేవ చేసే అవకాశం ఇప్పించమని మాదిగ సామాజిక వర్గం తరపున పెదపూడి శ్రీనివాస్ తెలిపారు.

# మొక్కు తీర్చుకున్న జనసేన విరాభిమాని



**రామచంద్రపురం,విశ్వం వాయిస్ న్యూస్ :**
పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపు సందర్భంగా మొక్కు తీర్చుకున్న అభిమాని. వివరాలులోకి వెళ్ళితే పిఠాపురంలో పవన్ కళ్యాణ్ అసంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే గా భారి మెజారిటీ తో గెలిచి రాష్ట్ర డిప్యూటీ సీఎం పదవితో పాటు పలు శాఖలు వచ్చిన సందర్భంగా రామచంద్రపురం నియోజకవవర్గానికి చెందిన రుద్రపాటి స్వామి అనే జనసేన వీరాభిమాని చిన్న లోవలో తలుపులమ్మ గుడి వద్ద మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి రామచంద్రపురం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిచేట్టి చంద్రశేఖర్ పాల్గొన్నా రు. నియోజకవర్గానికి చెందిన జనాసైనికులు అంకం శ్రీను,ఆరంకోటి ఆనంద్, అక్కిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బండారు బ్రదర్స్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన మణిబాబు

**కొత్తపేట,విశ్వం వాయిస్ న్యూస్ :**
కొత్తపేట నియోజకవర్గంలో సంచలన విజయం సాధించిన బండారు సత్యానందరావును ఆయన విజయానికి సంపూర్ణ మద్దతు ఇచ్చి విశేష కృషి చేసిన ఆయన సోదరుడు కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ను మంగళవారం ఆలమూరు మండలం కలవచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డే మణిబాబు వాడపాలెంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మణిబాబు నూతనంగా కొనుగోలు చేసిన కారును బండారు బ్రదర్స్ ప్రారంభించారు. ఇంతటి ఘనవిజయాన్ని అందించిన నియోజకవర్గ కూటమి నాయకులు ఈ సందర్భంగా సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే నాగేశ్వరరావు,వడ్డే రమణ, చీకట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.




# 18వ రోజు జీడిపిక్కల కార్మికుల ఆందోళన



**ఏలేశ్వరం,విశ్వం వాయిస్ న్యూస్,,**
ఏలేశ్వరం: తమను అక్రమంగా పనుల నుండి తొలగించారని చిన్నంపేట జాతీయ రహదారిపై జీడి పిక్కల ఫ్యాక్టరీ కార్మికులు చేపట్టిన నిరసన మంగళవారానికి 18 రోజుల చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ గత 18 రో1 జులుగా కార్మికులు అనేక విధాలుగా నిరసనలు చేపడుతున్న యాజమాన్యం గాని, అధికారులు గాని పట్టించుకోవటం లేదని ఆరోపించారు. తక్షణమే తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నూతన ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరిస్తుందని కార్మికులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని, నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ సాల్మన్ రాజు, బి నాని ఎస్ సుబ్బారావు బి అప్పారావు వై చిన్ని వి సతీష్, ఏ కుమారి, ఎం ప్రియాంక, సూర్యావతి, గౌరీ, దుర్గ, కార్మికులు ఉన్నారు.

# చొప్పెల్ల గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్యలు

### వైసిపి పార్టీ విడి జనసేనలోకి చేరిక



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్యలు ఇటీవలే వైసిపి పార్టీకి రాజీనామా చేసి నేడు వాడపాలెంలో బండారు శ్రీనివాస్ కార్యాలయం వద్ద జనసేన పార్టీలో చేరడం జరిగింది. కొత్తపేట నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా దంపతులు ఇద్దరూ ఇంఛార్జ్ కి సన్మానం చేసి,గ్రామాభివృద్ధికి, పార్టీ బలోపేతం చేయడానికి కృషిచేస్తాం అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్యనారాయణ (సత్య), సోము గంగాధర్, పల్లా శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు సోము శ్రీనివాస్, యం పి టి సి జాంపోలు నాగేశ్వరరావు, నాగిరెడ్డి మహేష్, తోరాటి వెంకటేశ్వర్లు, తోరాటి నాని, ఆకుల వెంకన్న, దంగేటి సత్యనారాయణ, కర్ర నాగశివ, అన్యం దుర్గరావు, శెల్లిశెట్టి వెంకన్న, ఆకేటి బాలు, మల్లవరపు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగురాళ్లపల్లి తునికాకు కాంట్రాక్టర్‌ను ప్రజలు క్షమించారు

### కూలీలను మోసం చేసినందుకే ఆకుల బోరాలు దగ్ధం.. మావోయిస్టుల లేఖ విడుదల..

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**
ఏడుగురాళ్లపల్లి లో తునికాకు గోదాము ను దగ్ధం చేసింది తామేనని భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కమిటీ ఆజాద్ పేరుతో మావోయిస్టులు లేఖ మంగళవారం విడుదల చేశారు. తునికాకు కాం ట్రాక్టర్ ను ప్రజలు క్షమించరని. చింతూరు మం డలం ఏడుగురాళ్లపల్లి తునికాకు కాం ట్రాక్టర్ పిం గళి సం పత్ రెడ్డి ప్రజలను మోసం చేసినం దుకే తునికాకు బోరాలను దగ్ధం చేశామని ఆ లేఖలో పేర్కొన్నారు . తునికాకుజి మోడం కొట్టిన కూలీలకు కాం ట్రాక్టర్ నేటికీ పూర్తిస్థాయిలో కూలి చెల్లిం చలేదని. అగ్రిమెం ట్ ప్రకారం తునికాకు కూలీలకు చెల్లిం చాల్సి న డబ్బు లు చెల్లిం చకుం డా ప్రజల సమక్షం లో జరిగిన తునికాకు ఒప్పం దాలను ఉల్లం ఘిం చి కూలీల దగ్గర నుం చి తక్కు వ ధరలకు తునికాకు సేకరిం చేం దుకు ప్రయత్నం చేశారు. కళ్ళే దారుల కమిషన్ తో పాటు ఇతర పనులకు కూలీలకు చెల్లిం చాల్సి న డబ్బు లు విషయం లో కూడా ఒప్పం దాలను ఉల్లం ఘిం చి తను ఇష్టారాజ్యం గా ఈ ప్రాం తం లో పనులు చేయిం చుకొని భారీ మొత్తం లో లాభాలను పొం దాలని అత్యా శకు వెళ్లాడు. తనకున్న పలుకుబడిని ఉపయోగిం చుకొని ప్రభుత్వం ,పోలీసుల అండదండలతో అమాయకులైన పేదలను వంచించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశాడని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆదివాసీ మహిళలను శారీరకం గా లోబర్చు కునేందుకు ప్రయత్నా లు చేశాడని. కూలీలను డబ్బు లు అడిగితే నోటికి వచ్చి న బూతులు తిట్టి భయపెట్టాలని చూశాడని ఆరోపించారు. దీని పర్య వసరం గా ప్రజల అభిష్టం మేరకు కాం ట్రాక్టర్ సేకరిం చిన తునికాకులను దగ్ధం చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో పింగళి సం పత్ రెడ్డి లాంటి కాంట్రాక్టర్లు ఏజెన్సీ లోఆకు సేకరణకు వస్తే ప్రజల చేత శిక్ష తప్ప దు అని హెచ్చ రిస్తు లేఖ విడుదల చేశారు. ఈ లేఖ చింతూరు మండలంలో సంచలన సృష్టించింది.

# పారిశుధ్యం,త్రాగునీరు పై దృష్టి పెట్టండి డి ఎల్ పి ఓ



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**
మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఏ ఎన్ ఎం లకు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో అమలాపురం డివిజనల్ పంచాయితీల అధికారి బొజ్జి రాజు మాట్లాడుతూ కార్యదర్శులు ప్రస్తుత వర్షా కాలంలో త్రాగు నీటి వనరుల పరిశుభ్రత, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ మండలంలో గల 58 త్రాగునీటి ట్యాంక్స్ శుభ్రపరిచి తేదీ బోర్డ్ లో వేయాలని, ఫీల్డ్ స్థాయిలో త్రాగునీరు ను కిట్స్ ద్వారా పరీక్ష చేయాలని ఆదేశించారు ప్రతి ఇంటికి వెళ్లి కాచి చల్లార్చిన నీటిని త్రాగాలి అని, నిల్వ మాంసం, చేపలు తినరాదని ప్రజలకు అవగాహన కల్పించాలని ఏ ఎన్ ఎం లను ఆదేశించారు ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఇ స్వామి, ఏ ఓ లక్ష్మణ రావు, ఈఓఆర్డీ ఎన్ వి సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రమణ, కార్యదర్శులు రాజ్ మోహన్ సత్యనారయణ మృదుల కుమారి సచివాలయం సిబ్బంది సంతోష్, హరి, కిరణ్, రోజా, శ్రీదేవి, నూర్, ప్రియాంక పాల్గొన్నారు.


# అగ్ని బాధితులకు సాయం



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**
చింతూరు మండలం లోని ఏడుగురాళ్లపల్లి పంచాయతీ లోనీ కాటుక పల్లిలో ఆదివారం సోడి నాంచారమ్మ ఇల్లు పిడుగు పడి దగ్ధమైంది. బాధితురాలు నాంచారమ్మకు బిజెపి, జనసేన పార్టీల తరఫున మంగళవారం బిందెలు, నిత్యవసర వస్తువులు, ఇతర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు డివిఎస్ రమణారెడ్డి, సవలం వీర్రాజు,సో డి.శాంతా, తుర్రం కాంతమ్మ, సోడే సత్యవతి, జనసేన మండల ఉపాధ్యక్షులు తీగల రవి, చిలకం కన్నారావు మండల కార్యదర్శి కారం దుర్గారావు, శివ ,పవన్, దూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు మరియు మగ్గంలలో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మగ్గం ,టైలరింగ్ కోర్సులలో ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల. రాంబాబు తెలిపారు. పైన ఉదహరించిన కోర్సులలో ప్రవేశానికి కనీసం పదవ తరగతి లేదా చదవగలిగే వారికి అవకాశం ఉంటుందన్నారు. జూన్ నెల 24 సోమవారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి అన్నారు. 45 రోజులపాటు జరిగే ఈ ఉచిత శిక్షణలో మెటీరియల్, అలాగే మధ్యాహ్న భోజనం ఉచితంగా అందించడం తో పాటు శిక్షణ అనంతరం ఉత్తీర్ణత పత్రాలను అందిస్తామని రాంబాబు తెలిపారు. కోర్సులో చేరేవారు ఫోన్ 9849847489,9490710850 నెంబర్లలో సంప్రదించాలని,లేదా స్వయంగా సంప్రదించాలనుకునే వారు లాలాచెరువు లోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమానికి రావాలని కోరారు.



## బడి ఈడు చిన్నారులందరూ బడిలోనే ఉండాలి
# 'నేను బడికి పోతా' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
## డిప్యూటీ కలెక్టర్ మధుసూధనరావు




**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:**
బడిఈడు చిన్నారులందరూ బడిలోనే ఉండాలని అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ మరియు సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మదుసూధనరావు పిలుపునిచ్చారు. రావులపాలెం మండలం పొడగట్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం 'నేను బడికిపోతా' ర్యాలీ ఎంఈవో పి.శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏపీసీ మదుసూధనరావు మాట్లాడుతూ విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, సమాజంలో ప్రతి ఒక్కరూ అక్షరాస్యులైనప్పుడే సమాజం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. 6%-%14 సంవత్సరాల వయస్సు లోపు చిన్నారులందరూ బడిలోనే ఉండాలన్నారు. బడి బయట ఉన్న చిన్నారులను బడిలో చేర్చేందుకు ఉద్దేశించిన 'నేను బడికి పోతా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకుని, పాఠశాలల పరిధిలోని బడిఈడు చిన్నారులందరూ బడిలో ఉండే విధంగా తల్లిదండ్రులను చైతన్యవంతం చేయాలన్నారు. ఇందుకు పంచాయతీరాజ్, కార్మికశాఖ, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఐసీడీఎస్ తదితర లైన్ డిపార్ట్మెంట్ల సహకారం తీసుకోవాలన్నారు. ర్యాలీ ప్రారంభానికి ముందు నిర్వహించిన సమావేశంలో ఎంఈవో శ్రీనివాసరాజు, నేను బడికి పోతా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి.రమేష్‌బాబు, సమగ్ర శిక్షా సీఎంవో బీవీవీ సుబ్రహ్మణ్యం, ఏఎంవో పి.రాంబాబు, పాఠశాల హెచ్ఎం ఎస్.వంశీకృష్ణ తదితరులు మాట్లాడుతూ జూలై 12వ తేదీ వరకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నేను బడికిపోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగసత్యవేణి, సీఆర్ఎంటీలు మల్లేశ్వరపు నాగరాజు, మారే రాజాబాబు, మారే శ్రీనివాస్, మొల్లేటి రాజేంద్రప్రసాద్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు డయేరియా బారిన పడకుండా
## అధికారులు చర్యలు తీసుకోవాలి



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
మండల కేంద్రమైన రాయవరంలో మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయితీ విస్తృణాధికారి ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున తాగు నీరు కలుషితమై ప్రజలకు డయేరియా బారిన పడే ప్రమాదముందన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీటి క్లోరినేషన్తో పాటు ట్యాంకులను శుభ్రం చేయించేందుకు చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ, అధికారులకు సూచించారు. పైపులైన్ల లీకేజీల మరమ్మతులు, పారిశుధ్య పనులు చేపట్టి పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు అలాగే గ్రామాలలో పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు యు ఎస్ చైతన్య కుమారి, రాయవరం పిహెచ్సి హెల్త్ ఎడ్యుకేటర్ ఏ సరోజిని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, ఏ ఎన్ ఎమ్ లు, తదితర గ్రామ పరిపాలన సిబ్బంది మండల పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

# కక్ష సాధింపు రాజకీయాలు తగవు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఏలేశ్వరం మంగళవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ అనంత బాబు మాట్లాడుతూ రాజకీయాల్లో అధికారం ఎవరికి శాశ్వతం కాదని, అధికారంలోకి వచ్చిన తర్వాత కక్ష సాధింపు చర్యలు తగవని అన్నారు. స్థానిక ఎర్రవరం రోడ్డులో కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ నిర్మిస్తున్న కట్టడాలను అడ్డుకుంటూ తెలుగుదేశం నాయకులు నిరసన తెలియజేయడాన్ని ఆయన తప్పు పట్టారు. వ్యవస్థలో ఏవైనా లోపాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు వెళితే యంత్రాంగం తగు చర్యలు తీసుకుంటుందని అంతేగాని ఈ విధంగా నాయకులు ధర్నాలు చేసి ఉభయ గోదావరి జిల్లాల్లో ఇంతకు పూర్వం ఎప్పుడూ లేని కల్చర్ తీసుకు వస్తున్నారని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉరుకుల సుబ్బారావు మాట్లాడుతూ స్థానిక ప్రజలందరూ సుపరిపాలన అందించాలనే ఉద్దేశంతో అత్యధిక మెజార్టీతో స్థానిక ఎమ్మెల్యేని గెలిపించారని, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా మీరు నడుచుకోవాలని హితవు పలికారు. బదిరెడ్డి గోవింద్ మాట్లాడుతూ ఆ స్థలాన్ని 2023 లోనే కొన్నానని,ఆ నిర్మాణాలకు లింగంపర్తి పంచాయతీ వారి వద్ద నుండి మరియు గోదావరి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (గుండా) వారి వద్ద నుంచి కూడా తగిన అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేస్తున్నానని, సంబంధిత పత్రాలను ఎవరైనా చూడాలనుకుంటే సిద్ధంగా ఉన్నాయని, ఆయన సమావేశంలో చూపించారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తి తనకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశారని, డబ్బులు నేను ఇవ్వకపోవడం వలనే ఇటువంటి చర్యలు పాల్పడుతున్నారని, తనపై కావాలనే బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇటువంటి దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.

# పాఠశాలల ఆడిట్ నిర్వహించిన ఆడిటర్లు



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:**
మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాలల ఆడిట్‌ను ఆడిట్ అధికారులు నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పాఠశాలల ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆడిట్ చేపట్టారు. హైదరాబాద్ జీసీరెడ్డి అండ్ అసోసియేట్స్ నుంచి వచ్చిన ఆడిటర్లు బి.పవన్‌కళ్యాణ్, ఎన్.టైటస్, బి.శివరమేష్‌లు పాఠశాలల ఆడిట్ నిర్వహించారు. ఆలమూరు, కె.గంగవరం, రామచంద్రపురం, కపిలేశ్వరపురం, రాయవరం, మండపేట, రావులపాలెం, కొత్తపేట మండలాలకు చెందిన 215 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ఆయా మండలాల విద్యాశాఖ కార్యాలయాలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల ఆడిట్ నిర్వహించారు. ఆడిట్ నిర్వహణను సమగ్ర శిక్షా ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్ అధికారి జి.ప్రవీణ్‌కుమార్, ఏఎంవో పి.రాంబాబులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎఫ్ఏవో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ బుధవారం అమలాపురం బాలికల ఉన్నత పాఠశాలలో అమలాపురం,అయినవిల్లి, అల్లవరం, అంబాజీపేట, ఐ.పోలవరం, కాట్రేనికోన, మలికిపురం, మామిడికుదురు, ముమ్మిడివరం, పి.గన్నవరం రాజోలు, సఖినేటిపల్లి, ఉప్పలగుప్తం మండలాలకు చెందిన 385 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ఆయా మండలాల ఎంఆర్సీ కార్యాలయాల ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.షాలెంరాజు, ప్రధనోపాధ్యాయులు భమిడిపాటి అప్పాజీ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ వి.నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్‌ని
# కలసిన మంగళంపల్లి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
మాజీ మంత్రి విశ్వరూప్ కు అత్యంత సన్నిహితులు, వైసీపీ నాయకులు, బ్రాహ్మణ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మంగళం పల్లి అంజిబాబు కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏపీలో పట్టాదారు
# పాసు పుస్తకాల నిలిపివేత



**కాకినాడ సిటీ,విశ్వం వాయిస్ న్యూస్ :**
రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో పంపిణీ కోసం గత సర్కారు ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను నిలిపివేయాలని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది..సుమారు 20 లక్షల మంది రైతులకు పుస్తకాలు అందాల్సి ఉండగా ఎన్నికల వల్ల వేలాదిమందికి అవి రాలేదు. మాజీ సీఎం జగన్ ఫోటో ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి..మరోవైపు రీ-సర్వే కొనసాగింపు పై సందిగ్ధం నెలకొంది.

## కోరుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో
# 88శాతం ఉత్తీర్ణత

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
కోరుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల జరిగిన సప్లమెంటరీ పరీక్షల్లో 88శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ శారద తెలిపారు. ఇటీవల జరిగిన పరీక్షల్లో 83 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయిగా 73మంది ఉత్తీర్ణత సాధించారని ఆమె తెలిపారు. అదేవిధంగా ఒకేషనల్ లో 24 మంది విద్యార్థిని విద్యార్థులకు గాను 20 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్ రామచంద్రరావు, కె.వి.ఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాపాక గ్రామంలో
# ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాములు ఏర్పాటు చేస్తూ ప్రజలలో ఆరోగ్యం పట్ల అవగాహన కలిగిస్తున్నారు. అందులో భాగంగానే రాపాక గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్ రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం ఏర్పాటు చేయబడింది ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎన్ రాజు ఎం ఎల్ హెచ్ పి చిన్నారి, ఏఎన్ఎం రోజా, ఆశాలు లక్ష్మి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# చింతూరులో విశాలాంధ్ర వార్షికోత్సవం



**చింతూరు డివిజన్,విశ్వం వాయిస్ న్యూస్:**
చింతూరులో 72వ వార్షికోత్సవవేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విశాఖపట్నం బ్రాంచ్ మేనేజర్ సనపల నరసింహులు 72 వార్షికోత్సవం కేకును కట్ చేసారు. స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ చింతూరులో 72 వార్షికోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. రంపచోడవరం, చింతూరు సబ్ డివిజన్ లోని మండలాలు తమకు నిర్దేశించిన ప్రకటనలు సేకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి విలేకరి ప్రసాద్, ఎటపాక విలేకరి మోహన్, కూనవరం విలేకరి రమేష్, వి ఆర్ పురం, చింతూరు విలేకరులు నాగేశ్వరరావు, భాస్కరా చారి తదితరులు పాల్గొన్నారు.

# సి.సి రోడ్డు శంకుస్థాపన



**మండపేట, విశ్వం వాయిస్:**
మండపేట మండలం, కేశవరం గ్రామంలో శ్రీ సర్వారాయ సుఘర్స్ లిమిటెడ్ వారు కేశవరం పంచాయితీ నుండి కూసు వారి ఇంటి వరకూ రూ.45 లక్షలతో నిర్మిస్తున్న సి.సి రోడ్డు కు శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉండమట్ల రామారావు, కర్రి తాతారావు, కంటిపూడి శ్రీనివాసరావు, ఉండమట్ల సురేష్, ఆళ్ళ రాజుబాబు, తదితర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్య ప్రభను
# కలిసిన విహెచ్పి సభ్యులు



**ఏలేశ్వరం,విశ్వం వాయిస్ న్యూస్:**
ఏలేశ్వరం విశ్వహిందూ పరిషత్ సభ్యులు ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు వరుపుల సత్య ప్రభ రాజాను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పురోహితులు ఆశీర్వచనాలతో సాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి సభ్యులు అలమండ దుర్గా వెంకటప్రసాద్,తూమురౌతు గురవయ్య,పురోహితులు బాబ్జి,మల్లేశ్వరి,ఇందిరా, సూర్య కుమారి తదితరులు ఉన్నారు.

# విశాఖ ఉక్కును ఐక్యంగా కాపాడుకుందాం



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఉక్కునగరం విశాఖ ఉక్కును ఐక్యంగా కాపాడుకుందామని తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే దీక్షల శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. తనను గాజువాక ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఉక్కు కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు, నిర్వాసితులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న గర్భాం మాంగనీస్ మైన్, కింతాడ క్వడ్జి మైన్, సారిపల్లి ఇసుక రీచ్ లను ఈ నెలలోనే విశాఖ ఉక్కుకు రెన్యువల్ అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. స్టీల్‌ప్లాంట్‌ను రక్షించడమే ప్రధాన ఆశయంగా పనిచేస్తానన్నారు. రాష్ట్రంలో ఏ పదవి ఇచ్చినా ప్లాంట్ రక్షణ ముందు తనకు తృణపాయమని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను భావితరాలకు అందించడమే తన ప్రధాన ధ్యేయమన్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్‌ను కలుపుకుంటూ స్థానిక స్టీల్ యాజమాన్యంతో ఈ నెల 24వ తేదీలోపు చర్చించి, సమగ్ర ప్రణాళికను తయారుచేసి కేంద్ర ప్రభుత్వం ముందు ప్రతిపాదిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, కార్పొరేటర్లు బొండా జగన్, మొల్లి ముత్యాలనాయుడు, పల్లా శ్రీను, పులి రమణారెడ్డి, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, జె.అయోధ్యరామ్, కెఎస్ఎన్, నీరుకొండ రామచంద్రరావు, విళ్లా రామ్మోహన్‌కుమార్, యు రామస్వామి, గణపతిరెడ్డి, కొమ్మినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.స్టీల్‌ప్లాంట్ గడ్డుపరిస్థితిపై పల్లాకు సిఐటియు వినతి ప్రజాశక్తి–ఉక్కునగరం : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రస్తుతం గడ్డుపరిస్థితిలో ఉందని, నివారణకు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలని కోరుతూ ఎమ్మెల్యే, తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ఆయన కార్యాలయంలో స్టీల్ సిఐటియు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న గనులను విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు గతంలో కేటాయించారని వాటిని గత ప్రభుత్వం రెన్యువల్ చేయకుండా ఆపిందని, తక్షణం రెన్యువల్ చేయాలని కోరారు. సిఐటియు సీనియర్ నాయకులు ఎన్.రామారావు మాట్లాడుతూ, గతంలో స్థానిక యాజమాన్యం ప్లాంట్ వృద్ధి కోసం కృషి చేసేవారని, నేటి యాజమాన్యం దానికి విరుద్ధంగా నడుస్తోందని, దీనిపై కేంద్రమంత్రికి వివరించి చర్యలు చేపట్టాలని కోరారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ, ప్లాంట్ మనుగడ సాగించాలంటే తక్షణసాయంగా వర్కింగ్ క్యాపిటల్‌ను అందిస్తూ, పూర్తిస్థాయి ఉత్పత్తి చేయడానికి అవసరమైన రా మెటీరియల్‌ను అందించే చర్యలు చేపట్టాలని అభ్యర్థించారు. దీనిపై పల్లా శ్రీనివాసరావు స్పందిస్తూ మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగిన కృషి అంతా చేస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న గనుల కేటాయింపు రెన్యువల్‌కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీ అందరి మద్దతుతో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచానని, ప్లాంట్ సమస్యను పరిష్కరించేంతవరకు తన ప్రయత్నాలను కొనసాగిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు శ్రీనివాసరాజు, కె.గంగాధర్, నీలకంఠం, మరిడయ్య, కృష్ణమూర్తి, మహేష్, వి.ప్రసాద్, రాజా, అప్పలరాజు, పవన్, ఒప్పంద కార్మిక సంఘాల ప్రతినిధులు జి.శ్రీనివాస్, నమ్మి రమణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నేత అప్పలరాజుకు అశ్రు నివాళి

**అప్పలరాజు పార్థివ దేహం వద్ద నివాళ్లర్పిస్తున్న లోకనాథం, తదితరులు**



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్**
విశాఖ కలెక్టరేట్, అనారోగ్యంతో సోమవారం కన్నుమూసిన విశాఖ జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రి అప్పలరాజు అంత్యక్రియలు మంగళవారం అశ్రు నయనాల నడుమ సాగాయి. తొలుత అప్పలరాజు పార్థివ దేహం వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, కార్యదర్శులు బి.జగన్, పి.మణి, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ, సిపిఎం నాయకులు వై.రాజు, ఎం.సుబ్బారావు, తదితరులు నివాళ్లర్పించారు. అనంతరం సిపిఎం జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు అధ్యక్షతన సంతాప సభ జరిగింది. నాయకులు మాట్లాడుతూ అప్పలరాజు జగదాంబ ఏరియా 31వ వార్డు కృష్ణా గార్డెన్‌లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారన్నారు. 25 ఏళ్లుగా సిఐటియు, సిపిఎం సభ్యునిగా సంఘం, పార్టీ విస్తరణకు శ్రమించారని గుర్తుచేశారు. డివైఎఫ్ఐలో పనిచేస్తూ అనేక మంది యువకులను పార్టీలోకి తీసుకొచ్చారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆటో యూనియన్‌ను విస్తరించడానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన భార్య వరుణ మహిళా సంఘంలో పనిచేసారని, తమ్ముడు గణేష్ ప్రస్తుతం విశాఖ జిల్లా ఉపాధ్యక్షునిగా, సిపిఎం జగదాంబ జోన్ కమిటీ సభ్యునిగా పనిచేస్తున్నారని తెలిపారు. కుటుంబం మొత్తం ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి సాగించిందని అన్నారు. అప్పలరాజు మృతి ఆటో కార్మికులకే కాకుండా మొత్తం కార్మికవర్గానికి, పీడిత ప్రజానీకానికి తీరని లోటని తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# తెలంగాణకు బీఆర్ఎస్ నాయకత్వం అవసరం

## కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్,విశ్వంవాయిస్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ నాయకత్వం అవసరమని, ఆ పార్టీ బతికే ఉండాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన పార్టీని కాపాడుకోవడానికి కేసీఆర్ కఅషి చేయాలని సూచించారు. తాము ప్రభుత్వంలో భాగమైనప్పటికీ ఉద్యమాలు, పోరాటాలు ఆపేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని పార్టీల సహకారంతో పాలన సాగించాలని సూచించారు. ప్రధానిపై కూనంనేని తీవ్ర విమర్శలు చేశారు. నరేంద్రమోడీ ప్రజాస్వామ్యాన్ని గౌరవించే వ్యక్తి కాదని అన్నారు. పదవి కోసం దిగజారుతారన్నారు. 400 సీట్లు గెలుస్తామని చెప్పిన బీజేపీ ఇప్పుడు అధికారం కోల్పోయే దశకు చేరుకుందని ఎద్దేవా చేశారు. బీజేపీతో పాటు కాంగ్రెస్ పార్టీలు సిద్ధాంతాలు మరిచాయని విమర్శించారు. ఇతర పార్టీలను చేర్చుకుంటూ అధికారం చేజిక్కించుకున్నాయని ధ్వజమెత్తారు.

# చంద్రబాబు, పవన్‌కల్యాణ్ భేటీ


**పోలవరం,విశ్వంవాయిస్ న్యూస్ :**



నామినేటెడ్ పోస్టులు భర్తీపై చర్చ డిప్యూటీ సిఎం హోదాలో పవన్‌కల్యాణ్ , సిఎం చంద్రబాబుతో తొలిసారిగా మంగళవారం సచివాలయంలో భేటీ అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక తొలిసారి సచివాలయానికి వచ్చిన పవన్‌ను చంద్రబాబు ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నాన్ని చూపించి మీరు ఆ గుర్తుకు హుందాతనం తెచ్చారని చంద్రబాబును ఉద్దేశించి పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఇద్దరి మధ్య పోలవరం ప్రాజెక్టు గురించి , జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఫలితంగా రాష్ట్రం ఏ మేరకు నష్టపోయిందనే అంశంపై సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు సమాచారం. పోలవరం ప్రాజెక్టు పనులను ఎలా ముందుకు తీసుకెళ్లాలి? కేంద్రం నుంచి ఎంతమేర సహాయం అందుతుంది? ఇందుకు సంబంధించిన అంశాలపై కీలకంగా చర్చ జరిగినట్లు సమాచారం. నామినేటెడ్ పోస్టుల భర్తీతో పాటు మంత్రివర్గ బేటీ, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ లాంటి అంశాలు చర్చించారు.
ఘన స్వాగతం పలికిన అమరావతి రైతులుడిప్యూటీ సిఎం హోదాలో తొలిసారిగా వచ్చిన పవన్‌కల్యాణ్‌కు అమరావతి రాజధాని రైతులు ఘన స్వాగతం పలికారు. సీడ్ యాక్సెస్ రోడ్డులోకి పవన్ కాన్వారు ప్రవేశించిన మొదలు సచివాలయం చేరే వరకు రోడ్డు కిరువైపులా రైతులు నిలబడి పూలు చల్లుతూ స్వాగతం పలికారు. గజమాలతో స్వాగతం పలికారు. వెంకటపాలెం నుంచి మందడం వరకు మహిళలు, అభిమానులు స్వాగత ర్యాలీ నిర్వహించారు. దారి పొడుగునా అభిమానులు, రైతులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.డిప్యూటీ సిఎం కార్యాలయంగా నీటి పారుదల శాఖ అతిథిగృహం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు విజయవాడలోని నీటిపారుదల శాఖ అతిథి గృహాన్ని కేటాయించారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు చేరుకున్న వెంటనే తొలుత అతిథి గృహాన్ని ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి పరిశీలించారు. రెండు అంతస్తుల ఈ గృహంలో పై అంతస్తులో నివాసం, దిగువ అంతస్తులో కార్యాలయం ఏర్పాటు చర్చించారు. ఈ కార్యక్రమంలో పవన్ వెంట మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ ఉన్నారు. నేడు డిప్యూటీ సిఎంగా బాధ్యతల స్వీకరణ: విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు డిప్యూటీ సిఎంగా పవన్‌కల్యాణ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ఆయన క్యాంపు కార్యాలయం పేర్కొంది.

# ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు 2024 ఎంట్రీలకు ఆహ్వానం జూన్ 19,2024

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**



వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు -2024 కోసం ప్రజాశక్తి సాహితీ సంస్థ ఎంట్రీలను ఆహ్వానిస్తోంది. పాత్రికేయ రంగంలో విశేషంగా కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు కోవిడ్ కాలంలో మినహా ప్రతియేటా ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నట్టు సాహితీ సంస్థ కార్యదర్శి ఎంవిఎస్ శర్మ మంగళవారం నాడిక్కడ ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసరు జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన అవార్డు ఎంపిక కమిటీ సూచన మేరకు ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానిస్తున్నామన్నారు. 2023 మే ఒకటి నుంచి 2024 జూన్ 18 వరకు తెలుగు దినపత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే ఎంట్రీలుగా పంపాలని, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఇందులో పాల్గనవచ్చని తెలిపారు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల వార్తా కథనాలను ఎవరైనా సూచించవచ్చని ఆ ప్రకటనలో కోరారు. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపకూడదని తెలిపారు. ఎంట్రీతో పాటు ఇది నా సొంతరచన, ఎవరినీ అనుకరించినది కాదని స్వీయ ధ్రువీకరణ పత్రం జత చేసి పంపాల్సి ఉంటుందన్నారు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేటట్లు పంపాలని, కవర్‌పై ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు–2024 కోసం అని స్పష్టంగా పేర్కొనాలని ఆ ప్రకటనలో కోరారు. ఇమెయిల్ ద్వారా కూడా పంపవచ్చన్నారు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుందన్నారు. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య

**శ్రీ పద్మావతి హైస్కూల్ అడ్మిషన్ల కరపత్రాలు విడుదల చేస్తున్న డైరెక్టర్ పి.ఆశా**



**ఆత్మకూరు,విశ్వంవాయిస్ న్యూస్ :**
నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య శ్రీ పద్మావతి హైస్కూల్‌లో వరుసగా మూడో ఏడాది ఉచిత బోధన ఆత్మకూరు పట్టణ, గ్రామీణ నిరుపేద విద్యార్థులకు సువర్ణవకాశం ఆత్మకూరు పట్టణంలోని తోటగేరి వీధిలో ఉన్న శ్రీ పద్మావతి హైస్కూల్ యాజమాన్యం వరుసగా మూడవ సంవత్సరం నిరుపేద, అనాధ విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు ముందడుగు వేసింది. ప్రస్తుత సమాజంలో విద్య వ్యాపారంగా మారింది. వివిధ రకాల ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. అయితే ఆత్మకూరు పట్టణంలోని శ్రీ పద్మావతి హైస్కూల్ మాత్రం ఇందుకు భిన్నంగా ముందుకు సాగుతోంది. ఇప్పటి వరకూ ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ఎవరూ తీసుకోని నిర్ణయం తీసుకుని ముందడుగు వేస్తుంది. నిరుపేద అనాథ విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తోంది శ్రీ పద్మావతి స్కూల్ యాజమాన్యం. విద్యార్థినీ విద్యార్థులు నిరుపేదలై తల్లి లేదా తండ్రి చనిపోయిన వారికి ఉచితంగా విద్యను అందిస్తామని చెబుతోంది. శ్రీ పద్మావతి హైస్కూల్‌ను 1984లో ప్రారంభించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు పాఠ్యంశాలను అలవోకగా అర్థమయ్యేలా భోధిస్తూ ముందుకు సాగుతున్నారు. విద్య, ఉద్యోగ రంగంలో విశేష అనుభవం కలిగిన స్నేహ స్టడీ సర్కిల్ యాజమాన్యం ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుంచి క్లాసులు నిర్వహణ చేపడుతున్నారు. అలాగే ఇతర ప్రయివేటు పాఠశాలల నుంచి శ్రీ పద్మావతి హైస్కూల్‌లో 2024–2025 విద్యా సంవత్సరానికి చేరే విద్యార్థులకు ఎలాంటి అడ్మిషన్ ఫీజు వసూలు చేయడం లేదు. పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలవంతమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యాభోధన అందిస్తున్నారు. ఉన్నత విద్యకు ఉపయోగపడేలా కంప్యూటర్ క్లాసులను విద్యార్థులకు పాఠశాలలో బోధిస్తున్నారు. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు సైతం నిర్వహిస్తున్నారు. పాఠశాలలో లైబ్రరీతో పాటు ల్యాబ్ నిర్వహణ చేపడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల మరింత అవగాహన కల్పిస్తున్నారు. నిత్యం చదువులతో విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా మానసిక ఉల్లాసానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్ క్లాసులు కూడా నిర్వహిస్తూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగేలా కృషి చేస్తున్నారు. 2023–24 పదవ తరగతి ఫలితాల్లో సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 పైగా, ముగ్గురికి మినహా అందరికీ 400 పైగా మార్కులు సాధించారు. 2023–24 పదో తరగతి ఫలితాల్లో యస్.శిరీష 576, కె.మణికంఠ 573 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచారు.

**సామాజిక దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నాం పి.ఆశా, శ్రీ పద్మావతి హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ :**సామాజిక దృక్పథంతో నిరుపేద అనాథ విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుత పరిస్థితిలో ప్రతి తల్లిదండ్రి పిల్లలను ఉన్నతంగా చదివించాలని అనుకుంటుంటారు. డబ్బు లేకపోయినా అప్పు చేసి పిల్లలను ప్రయివేటు పాఠశాలల్లో చేర్పిస్తుంటారు. ఆత్మకూరు పట్టణ, చుట్టుపక్కల గ్రామాల్లోని నిరుపేద అనాథ విద్యార్థులను ఆదుకునేందుకు తమవంతు సాయంగా ఉచితంగా విద్యను అందించడానికి స్నేహ స్టడీ సర్కిల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. గత రెండు సంవత్సరాలలో 70 మందికి పైగా నిరుపేద అనాథ విద్యార్థులకు ఉచిత విద్యా అందిస్తున్నాం.

# ఇకపై ఆ దారిన అందరూ వెళ్లొచ్చు!



**తాడేపల్లి,విశ్వంవాయిస్ న్యూస్ :**
తాడేపల్లిలోని మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నివాసానికి వెళ్లే రోడ్డు మూడంచెల భద్రతతో కూడుకుని ఉంటుంది. బయట వారు ఎవరూ ఆ మార్గం గుండా వెళ్లలేని పరిస్థితులు. మంత్రులు, ఉన్నత అధికారులు, ఎమ్మెల్యేలు మినహా ఆ రోడ్డువైపు మరొకరు వెళ్లలేని పరిస్థితి. ఇది నిన్నటిదాకా. నేడు పరిస్థితి మారిపోయింది. ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఓడిపోవడంతో జగన్ ఇంటి వద్ద పోలీస్ భద్రతను తగ్గించారు. రోడ్డుపై అందరికీ రాకపోకలకు అవకాశం కల్పించారు. ప్రభుత్వం పోలీసు భద్రత కూడా ఎత్తివేసింది. చెక్‌పోస్టుల వద్ద బారికేడ్‌లను కూడా తొలగించారు. గతంలో అమరారెడ్డికాలనీ పేరుతో బకింగ్ హోమ్ కాల్వ పంపింగ్ స్కీమ్ నుంచి అరవింద స్కూల్ వరకు వందలాది మంది పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. సిఎం నివాసం ఇక్కడ ఏర్పాటైన తరువాత అక్కడున్న ఇళ్లను మొత్తం తొలగించారు. దీనికి బదులుగా ఆత్మకూరు వద్ద ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి నిధులు కేటాయించారు. గతంలో సీతానగరం నుంచి బకింగ్ హోమ్ కాల్వ మీదుగా రేవేంద్రపాడు వరకు వెళ్లే ఈ కట్టను తాడేపల్లి బ్రిడ్జి నుంచి కుంచనపల్లి ఆంధ్రరత్న పంపింగ్ స్కీమ్ వరకు డబుల్ లైన్ రోడ్డు చేశారు. పాత కట్ట రోడ్డును అలాగే ఉంచారు. డబుల్ లైన్ రోడ్డు పక్కన భారీ ఎత్తున ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. గ్రీనరీ అభివృద్ధి చేశారు. ఈ దారిపై వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాగించడంతో అరవింద హైస్కూల్ తదితర పాఠశాలలకు వెళ్లే బస్సులతో పాటు రేవేంద్రపాడు వరకు వెళ్లే వాహనదారులకు 1.5 కిలోమీటర్ల దూరం కలిసి వస్తుంది. మరోవైపు జగన్ నివాసం చూడటంతో పాటు కాల్వ కట్ట వెంట వేసిన గ్రీనరీ చూడటానికి స్థానికులు తరలివస్తున్నారు. జగన్ ఇంటి ముందు సెల్ఫీలు దిగుతున్నారు. ఉదయం పూట నడక కొనసాగించే వారికి కూడా ఈ దారి వినియోగించే వీలుంది. ఈ రోడ్డులో ఉన్న అపార్టుమెంట్ వాసులు కూడా గతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని నేడు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# అందాల తాప్సి షో అదుర్స్

ఝుమ్మంది నాదం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ తాప్సి. ఈ అమ్మడు ఇండస్ట్రీలో అడుగు పెట్టడంతోనే లక్కీగా వరుస ఆఫర్లు దక్కించుకుంది. అయితే ఈ అమ్మడు నటించిన సినిమాల్లో ఎక్కువ శాతం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. తెలుగు లో ఈ అమ్మడు చేసిన సినిమాలు నిరాశ పచడంతో హిందీ సినిమాల్లో ఎంట్రీ ఇచ్చింది. అక్కడ మెల్ల మెల్లగా సినిమా లు చేస్తూ మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. బాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ స్థాయికి చేరింది. బాలీవుడ్ లో ఈ అమ్మడికి మంచి ఆఫర్లు దక్కుతున్నాయి. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలు నెట్టింట రెగ్యులర్ గా వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా మరోసారి ఈ అమ్మడి క్లీవేజ్ షో ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాప్సి యొక్క అందాల ఆరబోత ఫోటోలు ఎప్పటిలాగే వైరల్ అవుతున్నాయి. క్లీ వేజ్ షో తో ఈ అమ్మడి యొక్క పిక్స్ కి చూపు తిప్పుకోలేక పోతున్నాం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఔట్ ఫిట్ తో ఈ అమ్మడు అలరించడం జరుగుతుంది. తాజా ఫోటోలు ఈ అమ్మడి యొక్క అందం మరింతగా పెరిగిందా అన్నట్లుగా అనిపిస్తున్నాయి. తాప్సి ఇంతటి అందంగా ఉంది కనుకే బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ కి జోడీగా నటించిందంటూ కామెంట్స్ వస్తున్నాయి. ముందు ముందు బాలీవుడ్‌లో ఈ అమ్మడు మరిన్ని సినిమాలు చేయడం ఖాయం.

సినీ వాయిస్ CINEMA

# నవలా ఆధారంగా మహేష్-జక్కనల మూవీ ?



రాజమౌళి తదుపరి చిత్రం కోసం ఆఫ్రికన్ ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్ అడ్వెంచర్ స్టోరీ రెడీ చేస్తున్నట్లు ఆయన తండ్రి, రచయిత కెవి విజయేంద్ర ప్రసాద్ గతంలోనే క్లారిటీ ఇచ్చారు. జక్కన్న సైతం 'ఇండియానా జోన్స్' లాంటి హాలీవుడ్ మూవీ టెంప్లేట్ లో ఓ యాక్షన్ అడ్వెంచర్ చేయనున్నట్లు స్పష్టం చేశారు. అయితే ఇప్పుడు ఆఫ్రికన్-బ్రిటీష్ రచయిత విల్బర్ స్మిత్ రాసిన నవలల ఆధారంగా ఎస్ఎస్ఎంబీ 29 చిత్రాన్ని రూపొందిస్తున్నట్లుగా టాక్ నడుస్తోంది. దీని కోసం ఆయన రచించిన 'ట్రింఫ్ ఆఫ్ ది సన్', 'కింగ్ ఆఫ్ కింగ్స్' వంటి రెండు పాపులర్ అడ్వెంచర్ నవలల రైట్స్ కొనుగోలు చేసిన ట్లుగా బాలీవుడ్ మీడి యాలో ప్రచారం సాగుతోంది. మహేశ్ మూ వీ కోసం రాజమౌళికి ఇష్టమైన దక్షిణాఫ్రికా నవలా రచయిత విల్బర్ స్మిత్ రచనలపై రీసెర్చ్ చేస్తున్నట్లు విజయేంద్ర ప్రసాద్ ఆ మధ్య ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. మహేష్ బాబు ఎంతో ఇంటెన్సిటీ ఉన్న యాక్టర్ అని, ఆయన కోసం సాహసోపేతమైన కథను సిద్ధం చేస్తున్నట్లుగా తెలి పారు. ఇందులో భాగంగానే రెండు బెస్ట్ సెల్లింగ్ అడ్వెంచర్ నవలల హక్కులను తీసు కున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించి ఇప్పటికైతే మేకర్స్ సైడ్ నుండి ఎటువంటి అఫిషియల్ కంఫర్మేషన్ లేదు. ఒకవేళ ఇది నిజమైతే మాత్రం విల్బర్ స్మిత్ నవలల ద్వారా రాజమౌళికి ఖచ్చితంగా సినిమాకి కావాల్సిన సాలిడ్ మెటీరియల్ దొరుకుతుందని అనుకోవచ్చు. ఎందుకంటే ఈ రెండు పుస్తకాలు ఆఫ్రికాలోని సూడాన్‌లో సెట్ చేయబడ్డాయి. ఆఫ్రికన్ అటవీ ప్రాంతాలలోని అనేక పాత్రల సాహస యాత్రల గురించి వివరిస్తాయి. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని విజయేంద్ర ప్రసాద్ ఓ సందర్భంలో తెలిపారు. కాబట్టి విజువల్ రిఫరెన్స్ కోసం దర్శకుడు ఈ నవలల రైట్స్ తీసుకొని ఉండొచ్చనే టాక్ కూడా వినిపిస్తోంది. రాజమౌళి తన సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్ళకముందే, ప్రెస్ మీట్ పెట్టి కథా నేపథ్యాన్ని వివరిస్తూ ఉంటారు. మహేష్ బాబు చిత్రానికి కూడా ఇదే స్ట్రాటజీ ఫాలో అయితే, అన్ని విషయాలు ముందే వెల్లడించే అవకాశం ఉంది.

# పాయల్ ఘాటైన లుక్



గ్లామరస్ బ్యూటీగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న వారిలో పాయల్ రాజ్ పూత్ కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ ఎలాంటి సినిమా చేసినా కూడా అందులో తన గ్లామర్ తోనే ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తూ ఉంటుంది. ముఖ్యంగా ఆమె నటించిన ఆర్ఎక్స్ 100 సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అందులో పాయల్ రాజ్ పుత్ కనిపించిన విధానం కుర్రాళ్ళ మనసును గట్టిగానే దోచేసింది. ఇక తర్వాత సినిమాలలో కూడా ఆమె కాస్త గ్లామర్ డోస్ పెంచి ఆశ్చర్యాన్ని కలిగించింది. ముఖ్యంగా మంగళవారం సినిమాతో కూడా స్టన్ అయ్యేలా దర్శనమిచ్చింది. ఆ సినిమాలో కూడా బోల్డ్ సీన్స్ ఎంతగానో అట్రాక్ట్ చేసింది. అలాగే నటిగా కూడా ఆమె మంచి మార్కులు అందుకుంది అని చెప్పాలి. ఇలాంటి బోల్డ్ క్యారెక్టర్స్ కు పాయల్ రాజ్ పుత్ బెస్ట్ ఆప్షన్ అనే విధంగా ఆమె తన టాలెంట్ చూపించింది. ఇక సోషల్ మీడియాలో కూడా పాయల్ ఎప్పటికప్పుడు తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తుంది. రీసెంట్ గా ఆమె పోస్ట్ చేసిన కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పాయల్ బటన్స్ లేని సూట్ లో గతంలో ఎప్పుడూ లేనంత ఘాటుగా దర్శనమిచ్చింది. గతంలో బికినీలో కూడా కనిపించిన అమ్మడు ఈ లుక్ లో మాత్రం చాలా అందంగా ఉంది అంటూ ఫాలోవర్స్ చాలా పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. అయితే ఈ తరహా గ్లామర్ డోస్ ఎంత పెంచిన కూడా ఆమెకు అగ్ర హీరోలతో అవకాశాలు మాత్రం రావడం లేదు. చిన్న తరహా సినిమాల్లో ఎక్కువగా అవకాశాలు వస్తున్నాయి. అది కూడా లేడీ ఓరియంటెడ్ ప్రాజెక్టులలో ఎక్కువగా నటిస్తోంది. ఇక మంచి కంటెంట్ ఉన్న బిగ్ సినిమాలలో ఆమె అవకాశం అందుకోవాలని అనుకుంటుంది. రీసెంట్ గా మరొక లేడీ ఓరియంటెడ్ సినిమాతో కూడా ప్రేక్షకుల ముందుకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆ సినిమా అంతగా సక్సెస్ కాలేదు. నిర్మాతతో కాస్త విభేదాలు వచ్చినప్పటికీ చివరికి మళ్ళీ ఆమె చాలా కూల్ గానే రియాక్ట్ అయింది.

### 27 బంతుల్లోనే భారతీయ క్రికెటర్

# సంచలన సెంచరీ



టి20 రికార్డు బద్దలు సైప్రస్ పై మ్యాచ్ లో చౌహాన్ 27 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఏకంగా 18 సిక్స్ లు బాదాడు. మొత్తం 41 బంతుల్లో 144 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. టి20 ప్రపంచ కప్ లో భారత్ సూపర్ 8 మ్యాచ్ లు ఇంకా మొదలుకాలేదు కదా..? మరి భారత క్రికెటర్ ఏకంగా రికార్డు స్థాయిలో సెంచరీ ఎలా కొట్టాడు..? అసలు అమెరికా-కరీబియన్ దేశాల పిచ్ లపై మొత్తం ఇన్నింగ్స్ లో వంద పరుగులు రావడమే కష్టంగా ఉంటే.. మరి ఇతడు 27 బంతుల్లో సెంచరీ ఎలా కొట్టాడు..? ఇదేమైనా ఫేక్ న్యూసా? అసలు ఇది సాధ్యమా..? ఔను ఇది నిజమే.. సాధ్యమైంది కూడా.. ఎలాగంటే..? సగటు క్రికెట్ అభిమాని అసలు విని ఉండని పేరు. ఉత్తర ఐరోపాకు చెందిన బాల్టిక్ ప్రాంతంలోని దేశం ఇది. ఉత్తర సరిహద్దున ఫిన్లాండ్, పశ్చిమాన స్వీడన్, దక్షిణాన లాట్వియా, తూర్పున రష్యా దేశాలు ఉంటాయి. ఇప్పుడిప్పుడే క్రికెట్ లో ఓనమాలు నేర్చుకుంటోంది ఎస్తోనియా. అలాంటి దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు సాహిల్ చౌహాన్. న్యూజిలాండ్, నెదర్లాండ్స్, అమెరికా, కెనడా ఇలా అనేక దేశాలకు భారతీయ మూలాలున్న క్రికెటర్లు ఆడుతున్నారు. ఇలాంటివారి కోవలోకే చేరాడు సాహిల్ చౌహాన్. సాహిల్ చౌహాన్ భారతీయ మూలాలున్నవాడే. అయితే, భారత్ లోని ఏ ప్రాంతానికి చెందినవాడో మాత్రం తెలియదు. అతడి పేరును బట్టి రాజస్థాన్ లేదా పంజాబ్, ఢిల్లీకి చెందినవాడుగా భావించాల్సి వస్తోంది. ఇంతకుమించిన వివరాలు ఇంటర్నెట్ లో దొరకడం లేదు. కాగా, బ్యాటర్ల రాజ్యం అయిన టి20 క్రికెట్ లో చౌహాన్ రికార్డులు బద్దలు కొట్టాడు. ఏకంగా 18 సిక్స్ లు.. సైప్రస్ పై మ్యాచ్ లో చౌహాన్ 27 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఏకంగా 18 సిక్స్ లు బాదాడు. మొత్తం 41 బంతుల్లో 144 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇందులో ఆరు ఫోర్లు కూడా ఉన్నాయి. కాగా, మొత్తం నాలుగు టీ20లు ఆడిన చౌహాన్ చేసిన పరుగులు 162. తాజా 144 పరుగులు కూడా ఇందులో ఉన్నాయి. గేల్ రికార్డు మటాష్.. అంతర్జాతీయ టీ20ల్లో అతి తక్కువ బంతుల్లో సెంచరీ నమీబియాకు చెందిన జాన్ నికోల్ (33 బంతుల్లో) పేరిట ఉంది. దీనిని చౌహాన్ బద్దలుకొట్టాడు. లీగ్ లు సహా చూస్తే.. టీ20 ఫార్మాట్ లో గేల్ (30 బంతుల్లో సెంచరీ) రికార్డును కూడా సాహిల్ చెరిపేశాడు. సిక్సుల రికార్డూ బద్దలు.. ఒకే ఇన్నింగ్స్ లో అత్యధిక సిక్స్ ల రికార్డునూ చౌహాన్ చెరిపేశాడు.

క్రీడా వాయిస్

# ఒలింపిక్స్‌కు సబలెంక, జబీర్ దూరం



ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించడం లేదని ఆర్యానా సబలెంకా, అన్ జబీర్ ప్రకటించారు. ఆరోగ్య కారణాల రీత్యా ఒలింపిక్స్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు వీరిద్దరూ మంగళవారం వెల్లడించారు. ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఛాంపియన్ అయిన సబలెంక.. రెండుసార్లు వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ రన్నరప్ కూడాను. ప్రపంచ 3వ ర్యాంకర్ అయిన బెలారస్‌కు చెందిన సబలెంకా.. వరుసగా మేజర్ టోర్నీల్లో పాల్గన డంతో ఆరో గ్యం క్షీణిస్తుందన్న కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇక ట్యునీషియాకు చెందిన అన్స్ జబీర్ వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్‌పై దృష్టి సారించాలని నిర్ణయం తీసుకున్నారు. అన్స్ జబీర్ గత మూడు ఒలింపిక్స్‌లో ఒక్క మ్యాచ్ కూడా గెలుపొంద లేదు.

# వీర 'గంభీర' మనిషి



అతడు బ్యాట్ చేతిలో ఉంటే పోరాట యోధుడే.. కానీ, మైదానంలో దుందుడుకు.. అతడు వ్యూహాల పరంగా చాణక్యుడే.. కానీ, ఇప్పటి జట్టులోని ఆటగాళ్లతో కలిసిపోగలడా...? చూసేందుకు గంభీరంగా కనిపించే అతడు చేతల్లో ఎలాంటి ఫలితాలు చూపిస్తాడో..? టీమిండియా హెడ్ కోచ్ గా వస్తాడాని భావిస్తున్న మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ మంగళవారం క్రికెట్ సలహా మండలి ఇంటర్వ్యూకు హాజరయ్యాడు. ఇప్పటికే హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం పొడిగింపులో ఉండడం, ఈ నెలాఖరుకు అతడు దిగిపోవాల్సి ఉండడం.. రేసులో గంభీర్ మాత్రమే ఉండడంతో అతడికే అవకాశాలు అని తెలిసిపోతోంది. 2007 టి20, 2011 వన్డే ప్రపంచ కప్ లను టీమిండియా గెలుచుకోవడంలో అత్యంత కీలకపాత్ర గంభీర్ దే. ఆ రెండు కప్ ల ఫైనల్స్ లో గంభీర్ అద్భుత ఇన్నింగ్స్ లు ఆడాడు. మరికొన్ని విలువైన ఇన్నింగ్స్ లు కూడా ఆడిన అతడు ఓ దశలో కెప్టెన్సీకి అర్హుడిగానూ కనిపించాడు. కానీ, ఫామ్ కోల్పోయి జట్టుకు దూరమయ్యాడు. ఇక ఐపీఎల్ లో కోల్ కతా, లఖ్ నవూ సూపర్ జెయింట్స్ కు గంభీర్ మెంటార్ గా వ్యవహరించాడు. ఈ ఏడాది కోల్ కతా చాంపియన్ గా నిలవడంతో గంభీర్ పేరు మార్మోగింది. కాగా, 2012, 2014 సీజన్లలో కోల్ కతాకు టైటిల్స్ అందించింది గంభీరే. ఇప్పుడు టీమిండియాకు హెడ్ కోచ్ గా రానున్న అతడు జట్టును ఎలా నడిపిస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. నాడు కోహ్లితో ఢీ.. ఒకే రాష్ట్రానికి చెందినవారు అయినప్పటికీ.. గంభీర్, టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లికి ఒకరంటే ఒకరికి పడదనే అభిప్రాయం ఉంది. గతంలో ఇద్దరూ మైదానంలోనే వాదనకు దిగారు. నువ్వెంతంటే నువ్వెంత అనుకున్నారు. ఆ తర్వాత ఇద్దరూ కలిసిపోయారనేది వేరే విషయం. అయితే, వ్యక్తిత్వ పరంగా ఇద్దరూ దూకుడుగా ఉండే వ్యక్తులే. కోహ్లి కనీసం మూడేళ్లయినా టీమిండియాకు ఆడతాడు. కెప్టెన్ రోహిత్ రెండేళ్లలో తప్పుకొనే చాన్సుంది. ఈ నేపథ్యంలో గంభీర్ కోచ్ గా మూడేళ్లు లేదా నాలుగేళ్లు.. అసలు ఎప్పటివరకు ఉంటాడో చూడాలి.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com